# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 25-03-2024 | సంపుటి: 17 | సంచిక: 15 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## త్వరలో బీజేపీలోకి గాలి జనార్ధన్‌రెడ్డి!!

**కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం**



కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతుంది. మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి మళ్లీ భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు. సోమవారం ఆయన బీజేపీ

మిగతా 2లో..

## బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌పై కేసు నమోదు



బీఆర్ఎస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారా హిల్స్ రోడ్. నెం. 14లో భూకబ్జాకు యత్నించారంటూ నవయుగ కంపెనీ ప్రతినిధి చింతా మాధవ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు మాజీ ఎంపీ సంతోష్‌తో పాటు లింగారెడ్డి శ్రీధర్‌పై కేసు నమోదు

మిగతా 2లో..

# అవినీతి మరక అంటితే సిఎం అయినా లెక్కలేదు

### గతంలో తమిళనాడు సిఎంగా జయలలితపై అవినీతి కేసు

### జార్ఖండా సిఎం హేమంత్ సోరేన్‌కు అదేగతి

**ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మి పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేయడంతో ఇప్పుడు అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిఎంగా అధికారంలో ఉండగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయవచ్చా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దీనికి చట్టం ఏం చెబుతోంది..? అందుకు సంబంధించిన విధివిధానలు ఏమిటి అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. అయితే తమిళనాడు సిఎంగ ఆఉన్న సమయంలో జయలలితపై అవినీతి కేసులు నమోదయ్యాయి. ఆమెను అరెస్ట్ చేసే సమయం రావడంతో రాజీనామా చేసి, తన స్థానంలో పన్నీరు సెల్వంను సిఎంగా చేసి సందర్భం ఉంది. ఇకపోతే చట్టం దృష్టిలో ప్రతి భారతీయుడు సాధారణ వ్యక్తే.అన్నది రాజ్యాంగం చెబుతోంది. ఇందుకు ఎటువంటి నిబంధనలు లేనందువల్ల వారిపై క్రిమినల్ నేరం నమోదైతే దేశ ప్రధానమంత్రినైనా అరెస్ట్ చేయవచ్చుని నిపుణులు అంటున్నారు.**

న్యూఢిల్లీ,మార్చి24

పాలకుల నుంచి సాధారణ వ్యక్తుల వరకు ఈ నియమం అందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 361 ప్రకారం భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు.. వారి అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. ఈ నిబంధన కింద రాష్ట్రపతి, గవర్నర్ తన పదవికి సంబంధించిన అధికారాలు, విధులను అమలు చేయడం, వారు చేసిన, చేయాలనుకుంటున్న

మిగతా 2లో..




## కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇండియా కూటమి ఆగ్రహం

### మార్చి 31న భారీ ర్యాలీ చేపట్టనున్న కూటమి

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఆ నేపథ్యంలో ఆప్ పార్టీ నేతలు ఢిల్లీలో ఆందోళనకు దిగారు. ఓటమి భయంతోనే బీజేపీ కేజ్రీవాల్ ను అరెస్ట్

మిగతా 2లో..

## కేజ్రీవాల్ మార్కు పాలిటిక్స్

**ఈడీ కస్టడీ నుంచే సీఎంగా కేజ్రీవాల్ ఉత్తర్వులు**

అరవింద్ కేజ్రీవాల్ రూటే సెపరేటు. సామాన్యుడిగా పార్టీ నెలకొల్పినా, రెండు రాష్ట్రాల్లో అధికారం సాధించి ఆయన టాక్

మిగతా 2లో..

# కాంగ్రెస్‌కు అనుకూలంగా గత వందరోజుల పాలన

## రేవంత్ పాలనాతీరుపై ప్రజల్లో భరోసా

### కత్తులు నూరుతున్న పార్టీలు

### పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ



**తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు.**

హైదరాబాద్,మార్చి24:

గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే అస్త్రం కాబోతున్నది. అయితే గత వందరోజుల పాలన తీరు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ప్రజల్లో కూడా సానుకూలత ఏర్పడింది. దీంతో ఆ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గెల్చుకునేందుకు వ్యూహం పన్నుతోంది. మరీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరు ప్రజల్లో బాగా నాటుకు పోయింది. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం ఏర్పడుతోంది. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఏర్పడింది. అలాగే మోడీ పాలనా వైఫల్యాలను కూడా కాంగ్రెస్ ప్రచారంలో ఎండగట్టబోతున్నది. మరోవైపు ఎన్నికల్లో అభ్యర్థులను దింపడమే కష్టంగా మారిన తరుణంలో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి ఎంపి సీట్లు గెలవడం గడ్డుగా మారింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ మెల్లగా విమర్శలకు దిగుతున్నారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై తొలిసారిగా స్పందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం తెలంగాణ బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర పార్టీలు ఉన్నా.. తారాస్థాయి పోరుమాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే ఉండబోతోంది. ఇటీవల చేసిన కొన్ని సర్వేల్లో బిజెపి,కాంగ్రెస్‌లకు మాత్రమే పోటీ ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు తమ నమ్మకమైన సంస్థలతో సర్వేలు చేయించు కుంటున్నాయి. సర్వేల్లో వచ్చిన

మిగతా 12లో..

## వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ఆరూరి రమేష్

### ఖమ్మ నుంచి ఎంపీ అభ్యర్థిగా తండ్ర వినోద్ రావు

### 111మందితో బీజేపీ ఐదో జాబితా విడుదల

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర అధికార బీజేపీ 111 మందితో ఐదో విడత అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలు ప్రముఖులకు సీటు లభించింది. ఈ ఐదో విడత లిస్ట్ లో తెలంగాణ నుంచి ఇద్దరికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరుగురు అభ్యర్థులను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది.

ఈ జాబితాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ కు లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాన్ని బీజేపీ కల్పించింది. హిమాచల్ ప్రదేశ్ లోని మండీ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కంగనా బరిలో దిగనున్నారు. కంగనాతోపాటు దృశ్యకావ్యం రామాయం టీవీ సీరియల్ నటుడు

మిగతా 12లో..





## భారత్‌లో విలీనం కానున్న పీవోకే

### రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

భారత్‌లో పాక్ ఆక్రమిత కశ్మీర్ త్వరలోనే వీలీనం కాబోతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ఎప్పటికైనా భారత్ లోనే విలీనం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు కూడా భారత్ లోనే తాము విలీనం కావాలనుకుంటున్నట్లు తెలిపారని ఆయన అన్నారు. భారత్ లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు స్వయంగా డిమాండ్ చేస్తున్నారని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. త్వరలోనే అది సాధ్యం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజల నుంచి భారత్ లో కలవాలని

మిగతా 12లో..

## ఏ1గా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు

### ఫోన్ ట్యాపింగ్ కేసులో పురోగతి

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నాటి చీఫ్ ప్రభాకర్ రావును పోలీసులు ఏ వన్ గా చేర్చారు. ఏ2గా మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు, ఏ3 గా మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావు, ఏ4 గా అడిషనల్ ఎస్పీ భుజంగరావు, ఏ5 గా అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, ఏ6వ గా ఓ ప్రైవేట్ వ్యక్తి ఉన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మొత్తంలో కీలక సూత్రధారి ప్రభాకర్ రావేననిజ.. అతని కనుసన్నల్లోనే ఇదంతా జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ట్యాపింగ్ పరికరాలను, హార్డ్ డిస్క్ లను ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్టు

మిగతా 2లో..

# ఎగుమతులపై నిషేధం పొడగింపు

### ఉల్లి ఎగుమతుల కేంద్రం కీలక నిర్ణయం

సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఉల్లి ఎగుమతులపై నిరవధికంగా నిషేధాన్ని పొడగించింది. ఈ పరిణామం పలు అంతర్జాతీయ మార్కెట్లలో అధిక ధరల్ని ప్రేరేపించనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద కూరగాయల ఎగుమతిదారుగా ఇండియా ఉంది. గత డిసెంబర్ నెలలో ఉల్లిపై కేంద్రం నిషేధం విధించింది, ఇది మార్చి 31 వరకు కొనసాగుతుంది. అయితే, ఈ నిషేధాన్ని మరోసారి పొడగించింది. ఎగుమతులపై ఆంక్షలు విధించడంతో స్థానికంగా ధరలు సగానికి తగ్గాయి, కొత్తగా పంట అందుబాటులోకి

మిగతా 2లో..



# కుట్రపూరితంగా అసత్య ప్రచారం

### యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతాం

### అసత్య ప్రచారాలు చేసే యూట్యూబ్ చానళ్లను నిషేధించాలి

### భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కుట్రపూరితంగా అసత్యాలను ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లపై క్రిమినల్ కేసులు పెడతామని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యూట్యూబ్ ఛానళ్లు కొన్ని, ఏలాంటి ఆధారాలు లేకుండా అడ్డగోలుగా, అసత్యాలను పదేపదే ప్రసారం చేస్తున్నాయనీ తెలిపారు. ఇలాంటి యూట్యూబ్ ఛానళ్లపైన కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం ధావాలతోపాటు, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నందుకు క్రిమినల్ కేసులను కూడా నమోదు అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తంబ్ నెయిల్స్ పెడుతూ, వార్తల పేరుతో శుద్ధ అబద్ధాలను చూపిస్తున్నాయి. గుడ్డి వ్యతిరేకత వలనో లేదా అధికార పార్టీ ఇచ్చే డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరపూరితమైన, చట్టవిరుద్ధమైన వీడియోలను,

మిగతా 2లో..



# సంపాదకీయం

## విజయంకోసం తీవ్రంగా యత్నిస్తోంది

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేస్తే తప్ప తాము కోరుకున్న 400 మార్కును దాటలేమని మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. ఇప్పుడేమో తెలంగాణలో 17 సీట్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్కువ కష్టపడు తున్నారు. దక్షిణాదిని ఈసారి గుప్పిట పెట్టుకోవాలని ఆయన పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేశారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా మొన్నటి అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కర్నాటకలో ఎత్తులు,పొత్తులతో అధికారం చేజిక్కించుకున్నారు. కర్ణాటక విజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014లోనే ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో నాలుగు స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. బీజేపీకి, మోదీకి అదే అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. ఉత్తరాదిలో ఈసారి మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఆ సంఖ్యను మరింత పెంచుకోవడం కోసం దక్షణాదిలో ప్రత్యేక ప్రయత్నం మొదలు పెట్టారని చెప్పాలి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు,సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. ఈ క్రమంలో అక్కడ పార్లమెంట్ సీట్లు అధికంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత మేలు కలిగే అవకావం ఉంది. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పోరింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. తెలంగాణలో బలం పెంచుకోవడంతో పాటు ఆంధ్రాలో నాలుగు సీట్లు సంపాదించుకుంటే లక్ష్యం నెరవేరి నట్లే. నిజానికి తెలంగాణ బీజేపీకి ముందునుంచి అనుకూలంగానే ఉన్నా దానిని సక్రమంగా వినియోగించు కోవడంలో బిజెపి తప్పటడుగులు వేసింది. బీఆర్‌ఎస్‌లో కొందరిని, కాంగ్రెస్‌లో కూడా కొందరిని తమ వైపు తిప్పుకుని చక్రం తిప్పగల అవకాశం బీజేపీకి వస్తుంది. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి మొదటి దశలో 42 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. తమిళనాడులో ఒకే దశలో ఎన్నికలు పూర్తి కానున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం తమిళనాడులోని 39 స్థానాలకు గాను డీఎంకే 24, కాంగ్రెస్ 8, సీపీఐ, సీపీఎం చెరో రెండు సీట్లు, వీసీకే, ఐయూఎంఎల్ ఒక్కో సీటు, అన్నాడీఎంకే ఒక్కో సీటు గెలుచుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో గౌరవప్రదమైన స్థాయిలో సీట్లు గెలవడంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా తమిళనాడులోని 39 స్థానాల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేస్తుంది. ఈసారి కనీసం 5 నుంచి 10 స్థానాలు ఎన్డీయే కూటమి గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా మార్చేశారు అన్నామలై. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో తమిళనాడులో బీజేపీ ఏ మేరకు ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# అవినీతి మరక అంటితే సీఎం అయినా లెక్కలేదు



మొదటిపేజీ తరువాయి..

ఏదైనా చర్యకు ఏ న్యాయస్థానానికి జవాబుదారీగా ఉండనవసరం లేదు. ఈ ప్రత్యేక మినహాయింపు ఒక్క రాష్ట్రపతి, గవర్నర్‌లకు మాత్రమే ఉంటుంది. అందువల్ల వారు పదవిలో ఉన్నప్పుడు క్రిమినల్ నేరాలలో కూడా అరెస్ట్ చేసే అధికారం ఎవరికీ లేదు. పదవీ విరమణ అనంతరం మాత్రమే వారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. వీరి పదవీకాలం ముగిసే వరకు సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్‌ల నుంచి నిరోధించవచ్చు. కానీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు.

ఐచట్టం ముందు అందరూ సమానమనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. అందుకే వివిద సందర్భాల్లో కొందరు రాజీనామా చేసిన సందర్భాలు ఉన్నాయి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 నిబంధనల ప్రకారం.. కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేస్తే ఏ వ్యక్తినైనా అరెస్టు చేయవచ్చు. నిందితుడు పరార్ అయ్యే అవకాశం ఉందని, సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాడని, చట్టపరమైన పక్రియ నుంచి తప్పించుకునే విధంగా ప్రవర్తిస్తాడనడానికి తగిన కారణం ఉంటే మాత్రమే వారిని అరెస్టు చేయాలి. ఈ లెక్కన ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసే అధికారం రాజ్యంగం ప్రకారం ఉంటుంది. అయితే సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 135 ప్రకారం.. పార్లమెంటు సభ్యులు 40 రోజుల ముందు, 40 రోజుల తర్వాత, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో అరెస్టు చేయడానికి వీలులేదు. మూడు పార్లమెంటు సమావేశాలు ఒక్కొక్కటి 70 రోజులు ఉండటంతో, దాదాపు 300 రోజుల వరకు వీరిని అరెస్ట్ చేసే అధికారం ఉండదు. ఈ రక్షణ కేవలం సివిల్ కేసులకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర నేరాల విషయంలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులెవరికీ రక్షణ ఉండదు. దేశ చరిత్రలో అత్యంత వివాదాస్పద రాజకీయనాయకుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఒకరు. విలక్షణమైన వ్యక్తిత్వంతో తమిళనాడు రాష్ట్రానికిపలుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి దేశంలో మొట్టమొదటి సారి అరెస్ట్ అయిన సిట్టింగ్ ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. గ్రామాలకు కలర్ టీవీ సెట్ల కొనుగోలులో అవినీతికి పాల్పడినందుకు ఆమెను డిసెంబర్ 7, 1996న అరెస్టు చేయగా.. నెలపాటు జైలులో ఉన్నారు. ఇలా జార్ఖండా సిఎం, ఇప్పుడు కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు.

## త్వరలో బీజేపీలోకి గాలి జనార్ధన్‌రెడ్డి!!

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రశాఖ అధ్యక్షుడు విజయేంద్ర సమక్షంలో కాషాయం కండువా కప్పుకోబోతున్నారు.నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కావడం ఖాయమన్నారు గాలి జనార్ధన్ రెడ్డి. 2022లో స్థాపించిన కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల వేళ కర్ణాటక బీజేపీకి పెద్ద బూస్ట్ లభించబోతోంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి చేరుకుంటున్నారు. సోమవారం గాలి బీజేపీలో చేరుతున్నారు. మల్లేశ్వరంలోని బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో పార్టీలోకి చేరనున్నట్టు ప్రకటించారు. బీజేపీ తమ రక్తంలో ఉందన్నారు. ఇప్పుడు సొంత పార్టీలోకి తిరిగి వస్తున్నట్లు చెప్పారు.బీజేపీకి బయట నుంచి మద్దతు ఇవ్వాలని



తొలుత భావించినట్టు, కానీ తమ పార్టీ కార్యకర్తలు విలీనానికి ఓటు వేశారని చెప్పారు. బీజేపీ తమ రక్తంలోనే ఉందని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని అయ్యేందుకు తాను మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ పార్టీలో చేరి సాధరణ కార్యకర్తగా పని చేస్తానన్నారు.పార్టీలో చేరాలని బీజేపీ నుంచి తనకు ఆహ్వానం అందిందన్నారు గాలి జనార్ధన్‌రెడ్డి. సోమవారం పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు విజయేంద్ర సమక్షంలో బీజేపీలో చేరబోతున్నట్టు తెలిపారు. చిత్రదుర్గ, గుల్బర్గా, కొప్పల్, రాయచూర్, బళ్లారి, విజయనగరం నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు తన నిర్ణయానికి మద్దతు తెలిపారని అన్నారు. బీజేపీలో పార్టీని విలీనం చేసేందుకు అందరూ అంగీకరించారని అన్నారు. బళ్లారితో సహా అన్ని జిల్లాల కార్యకర్తలు పార్టీని బీజేపీలో విలీనం చేయాలని కోరారు. అందరూ ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉంది. సోమవారం విజయేంద్ర సమక్షంలో బీజేపీలో చేరుతున్నని గాలి జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష పార్టీని 2022లో స్థాపించారు గాలి జనార్దన్ రెడ్డి. ఇప్పుడు ఆ పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి, పార్టీ నేతలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జనార్ధన్ రెడ్డితో పాటు పార్టీ నేతలంతా బీజేపీ కండువా కప్పుకోనున్నారు. కొద్దిరోజుల క్రితమే ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో గాలి జనార్ధన్ రెడ్డి సమావేశమయ్యారు. తరువాత తన పార్టీ మద్దతుదారులతో, కేఆర్‌పీపీ భవిష్యత్తుపై చర్చించారు. పార్టీని బీజేపీలో విలీనం చేయాలనే తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

## కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇండియా కూటమి ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

చేసిందంటూ ఆరోపింస్తున్నారు. ఈ నేపథ్యంలో విపక్షాల ఇండియా కూటమి ఢిల్లీలో భారీ ర్యాలికి పిలుపునిచ్చింది. మార్చి 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్ లో సేవ్ డెమోక్రసీ పేరుతో భారీ ర్యాలీ చేపడుతున్నట్లు ప్రతిపక్షాల నేతలు తెలిపారు. లిక్కర్ పాలసీ కేసులో ఈడీ అధికారులు ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్ట్ చేశారు. ఈ తరుణంలో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కు నిరసనగా ప్రతిపక్షాల కూటమి ఇండియా బ్లాక్.. మార్చి 31న ఢిల్లీలోని రాంలీలా మైదాన్ లో మెగా మార్చ్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. సేవ్ డెమోక్రసీ పేరుతో ఈ భారీ బహిరంగ ర్యాలీ చేపడుతున్నట్లు వెల్లడించింది. ఆప్ నేతలతో కలిసి కాంగ్రెస్, సీపీఎం నేతలు సంయుక్త నిరసనలో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆప్ నేతలు తెలిపారు.కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన తీరుపై ప్రజల్లో చాలా ఆగ్రహం ఉందని ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. ఓటమి భయంతోనే బీజేపీ ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ప్రతిపక్షాల కూటమి ఆరోపించింది. రాజకీయ నాయకులను భయపెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుందని విమర్శించారు.కేజ్రీవాల్ అరెస్ట్ పై ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అరవిందర్ సింగ్ లవ్లీ బీజేపీపై మండిపడ్డారు. ఎన్నికైన సీఎంలను అరెస్ట్ చేస్తున్నారని, పురాతన పార్టీలకు చెందిన ఖాతాలను కూడా స్వాధీనం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యుద్ధం చేస్తున్నారని.. ఈ సమయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్య దేశమేనా అంటూ ప్రశ్నించారు. మార్చి 31వ తేదీనా ఇండియా బ్లాక్ కు చెందిన మిత్రపక్షాల నేతలు ఏకతాటిపైకి వచ్చి ర్యాలీలే పాల్గొంటారని సీపీఎం నేత రాజీవ్ కున్వార్ తెలిపారు. ప్రజాస్వామ్యంపై జరిగే ఇటువంటి దాడులను తాము సహించేది లేదని అన్నారు.

## కేజ్రీవాల్ మార్కు పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి..

ఆఫ్ ది కంట్రీ అయ్యారు. సీఎం హోదాలో జైలుకు వెళ్లినా ఆయన మార్కు పాలిటిక్స్ చూపిస్తున్నారు. లిక్కర్ కేసు విషయంలో %జుణ% కస్టడీలో ఉన్న కేజ్రీవాల్.. జైలు నుంచి కూడా పాలన ఎలా చేయాలో చేసి చూపిస్తున్నారు. ముఖ్యమంత్రి హోదాలో %జుణ% కస్టడీ నుంచి తొలి ఆర్డర్ ఇచ్చారాయన.



జలవనరుల విభాగానికి సంబంధించిన వర్క్ ఆర్డర్ కాపీని రిలీజ్ చేశారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాలో సమస్యలు తలెత్తడంతో.. సమస్యలు ఉన్నచోట, ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు కేజ్రీవాల్. "ప్రజలు బాధపడకూడదు. ఎండాకాలం కూడా దగ్గర పడుతోంది. అవసరమైతే లెఫ్టినెంట్ గవర్నర్‌ను కూడా సహాయం కోరండి. ఆయన సహాయాన్ని తిరస్కరించరు" అని కూడా లేఖలో పేర్కొన్నారు.కేజ్రీవాల్ ఇప్పటికీ తమ %జవీ% అని ఆమ్‌ఆద్మీ చెబుతోంది. జైల్లో ఉన్నా కేజ్రీవాల్ ప్రజల కోసమే పనిచేస్తారన్నారు ఢిల్లీ మంత్రి ఆతిషి. %జుణ% కస్టడీలో ఉన్నా, ప్రజల కోసం ఆయన ఆలోచిస్తూ, లేఖ రాసినపుడు, తనకు కన్నీళ్లు వచ్చాయన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21 న దేశ రాజధానిలోని సివిల్ లైన్స్ ప్రాంతంలోని ఆయన అధికారిక నివాసంలో సోదాలు చేసిన తర్వాత మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద %జుణ% అరెస్టు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్‌ని న్యాయస్థానం దోషిగా నిర్ధారణ చేయలేదంటోంది ఆప్. ఈ క్రమంలో కస్టడీ నుంచి కేజ్రీవాల్ ఫస్ట్ ఆర్డర్ చర్చనీయాంశం అయింది. జైలు రూల్స్ ప్రకారం.. ఫ్యామిలీ మెంబర్స్, మిత్రులు, ఇతర సన్నిహితులు మాత్రమే ఖైదీని కలిసేందుకు జైలు నిబంధనలు అనుమతిస్తాయి.కాబట్టి, జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం అంత ఈజీ కాదని తీహార్ జైలు మాజీ న్యాయ అధికారులు అంటున్నారు.

## బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌పై కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. 129/54 సర్వే నెం. లో 1350 చదరపు గజాల స్థలాన్ని నవయుగ కంపెనీ కొనుగోలు చేసింది. ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ఆ స్థలం కబ్జా కు ప్రయత్నిస్తున్నారని చింతా మాధవ్ ఈ నెల 21న ఫిర్యాదు చేశారు. ఐపీసీ 400, 471, 447, 120బి రెడ్ విత్ 34 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.



# కుట్రపూరితంగా అసత్య ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఫేక్ న్యూస్ లను ప్రచారం చేస్తున్నాయన్నారు. ఇది వ్యక్తిగతంగా నాతోపాటు, మా పార్టీని దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే జరుగుతున్నదని భావిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.ప్రజలను అయోమయానికి గురి చేసి, తప్పుదోవ పట్టించేందుకు చేస్తున్న చర్యగా భావిస్తున్నామన్నారు. గతంలో మాపై అసత్య ప్రచారాలను, అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన కూడా న్యాయపరమైన చర్యలు ప్రారంభించామనీ తెలిపిన కేటీఆర్, ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ ఛానల్స్ చేస్తున్న ఈ దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదుర్కొంటామన్నారు. అసత్యాలను అదేపనిగా ప్రచారం చేసి, అడ్డమైన తంబునెల్స్ తో వార్తల పేరిట ప్రాపగండకు పాల్పడుతున్న యూట్యూబ్ ఛానళ్లపైన పరువు నష్టం కేసులు నమోదు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామనీ హెచ్చరించారు. దీంతోపాటు ఆయా యూట్యూబ్ ఛానళ్లను నిషేధించాలని యూట్యూబ్ కి అధికారికంగా ఫిర్యాదు కూడా చేస్తామనీ తెలిపారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూనే, కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ ఛానళ్లు చట్ట ప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి కుట్రపూరిత చానళ్ల ప్రాపగాండా,, అసత్య ప్రచారం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ ప్రజలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. గతంలో తమపై అవాస్తవాలను ప్రసారం చేసిన, ప్రచురించిన మీడియా సంస్థలపైన న్యాయపరమైన చర్యలు ప్రారంభించామని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రస్తుతం కొన్ని యూట్యూబ్ చానల్స్ చేస్తున్న దుర్మార్గపూరిత, కుట్రపూరిత చర్యలను చట్టబద్ధంగా ఎదురొంటామని తెలిపారు. ఆయా చానళ్లను నిషేధించాలని యూట్యూబ్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని ఆయన సూచించారు. కుట్రపూరితంగా వ్యవహారం నడిపే యూట్యూబ్ చానళ్లు చట్టప్రకారం తగిన శిక్షకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.



## హోళీ..వసంతాగమన సూచిక !

తిరుమల,మార్చి24: ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహూ.. కుహూ.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..

# ఎగుమతులపై నిషేధం పొడగింపు

మొదటిపేజీ తరువాయి..

వచ్చింది, దీంతో బ్యాన్ ఎత్తివేయొచ్చని వ్యాపారులు భావించారు.తాజాగా విధించిన నిరవధిక నిషేధం, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగుతుందని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇలా బ్యాన్ విధించడం ఆశ్చర్యకరంగా ఉందని, అవసరం లేదని, ఇప్పటికే సప్లై పెరగడంతో ధరలు చాలా తగ్గాయని, కొత్త పంట కూడా అందుబాటులోకి వచ్చిందని ముంబైకి చెందిన ఓ ఎగుమతి సంస్థ చెప్పింది. దేశంలోనే పెద్ద మొత్తంలో ఉల్లిని ఉత్పత్తి చేసే మహారాష్ట్రలో హోల్ సేల్ మార్కెట్‌లో ఉల్లి ధర డిసెంబర్ నెలలో 100 కిలోలకు రూ. 4500 నుంచి ప్రస్తతం రూ. 1200కి పడిపోయింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు దేశవ్యాప్తం 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. మరోసారి ప్రధానిగా మోడీ అధికారంలోకి రావాలని భావిస్తున్నారు. ఈ సమయంలో ఉల్లి ధరల్ని అదుపులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్, మలేషియా, నేపాల్, యూఏఈ వంటి దేశాలు ఇండియా నుంచి దిగుమతులపై ఆధారపడుతాయి. ఈ నిషేధం తర్వాత ఆ దేశాల్లో ఉల్లి రేట్లు పెరిగే అవకాశం ఉంది. కొనుగోలుదారులకు వేరే మార్గం ఉండదు కాబట్టి, భారతదేశ చర్య ప్రత్యర్థి ఎగుమతిదారులు ఎక్కువ ధర కోట్ చేయడానికి అనుమతిస్తుందని ముంబైకి చెందిన ఓ ఎగుమతి కంపెనీ ఎగ్జిక్యూటివ్ చెప్పారు. మార్చి 31, 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారతదేశం రికార్డు స్థాయిలో 2.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేసింది.



## ఏ1గా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

విచారణలో తేలింది. ప్రణీత్ రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ లు, డివైజ్ లను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని రిట్రీవ్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. హార్డ్ డిస్క్ లు రిట్రీవ్ అయితే కేసుకు సంబంధించి పూర్తి సమాచారం లభించనుంది. ప్రణీత్ రావు కేసులో మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలకు 14 రోజులు రిమాండ్ విధించారు మెజిస్ట్రేట్. వారిద్దరిని చంచల్ గూడ జైలుకు తరలించారు. ఏప్రిల్ 6 వరకు భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ లో ఉండనున్నారు. అదేవిధంగా కస్టడీ పూర్తయిన ప్రణీత్ రావును కూడా వారితో పాటు జైలుకు తరలిస్తున్నారు. ముగ్గురిని కలిపి విచారించడానికి సోమవారం మరోసారి పంజాగుట్ట పోలీసులు కస్టడీ పిటిషన్ వేయనున్నారు . మరోవైపు ప్రణీత్ రావు ఈనెల 27 వరకు రిమాండ్ లోనే ఉండనున్నారు. ముగ్గురిని కలిపి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు భుజంగరావు, తిరుపతన్న తరఫు లాయరు వారికి బెయిల్ మంజురు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్ ను మెజిస్ట్రేట్ తోసిపుచ్చారు. అటు పంజాగుట్ట పోలీసులు ప్రణీత్ రావు కస్టడీ పొడిగించాలని కోరగా మెజిస్ట్రేట్ నిరాకరించారు. రేపు మరోసారి ముగ్గురిని కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేసుందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం. ముగ్గరిని కలిపి విచారిస్తే మరింత కీలక సమాచారం రాబట్టొచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఇండియా మిషన్ జైన్ చర్చిలో ఘనంగా మట్టల పండుగ



**రామకృష్ణాపూర్, మార్చి 24, ప్రజా జ్యోతి** రామకృష్ణాపూర్ పట్టణంలోని సియోను ప్రార్థనా మందిరం ఇండియా మిషన్ జైన్ చర్చి లో మట్టల ఆదివారాన్ని చర్చి సెక్రేటరీ దేవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, చర్చి సభ్యులు యువకులు చిన్న పిల్లలు మట్టలతో భక్తి గీతాలు అలపిస్తూ పట్టణ పుర వీధుల వెంబడి హొసన్నా జయం జయం అంటూ తిరిగారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. యేసు ప్రభువు జేరుసలేం పట్టణంలో ప్రప్రథమంగా ప్రవేశించినపుడు అక్కడి ప్రజలు యేసు ప్రభువును గాడిదపై తీసుకుని వస్తూ, పెద్దఎత్తున వివిధ రకాల మట్టలతో (చెట్ల కోమ్మలతో) ఘన స్వాగతం పలుకుతారు. దీనినే క్రైస్తవులు మట్టల పండుగగా ఆచరిస్తారని ఈ పండగను గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం రోజున జరుపుకొంటారు. ఈ వారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణిస్తారని చర్చి పాస్టర్ రవి రఘుయేలు దైవ సందేశం చేసారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో చర్చి వైస్ ప్రెసిడెంట్ డి భాస్కర్, ట్రెజరర్ సంతోష్ కుమార్, కమిటి సభ్యులు జీ దావీదు, ఆర్ కరుణాకర్, వి ప్రవీణ్, సంఘ సభ్యులు కే కృపాదానం, ఎన్ దేవదాస్, ఆర్ దేవదాస్, రాజారత్నం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి





**మందమర్రి , మార్చి 24(ప్రజాజ్యోతి) :** శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ కోరారు. రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఆదివారం మందమర్రి పట్టణంలో మందమర్రి సర్కిల్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసు వారి నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, ప్రవీణ్ కుమార్, 100 మంది కేంద్ర బలగాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నూరు నియోజకవర్గంలో నీటిగోస






**త్రాగునీటి వసతులు కరువై పోరుబాట పడుతున్న మహిళలు**

**త్రాగునీరు అడిగే మహిళలపై ఎమ్మెల్యే గరం**

**అక్రమ కేసులు బణాయిస్తూ నిరుపేదలపై జులుం**

**ప్రజాజ్యోతి మార్చి 24(చెన్నూరు)** త్రాగునీటి వసతులు కరువై చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిలబడి తమకు నీటి వసతి కల్పించాలని నాయకులను కోరిన పాపానికి మహిళలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న ఘటనలు చెన్నూరులో చర్చనీయాంశంగా మారాయి. వేసవి కాల నేపథ్యంలో ఎండలు మండుతుండగా, నియోజకవర్గంలో త్రాగునీరు లేక అష్ట కష్టాలు పడుతున్న ప్రజలను చూసి చలించి, పోరుబాట పట్టి ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట నిలబడి నాయకులను, అధికారులను ప్రశ్నించిన కారణంగా ఎన్నికల కోడ్ ను ఆసరాగా చేసుకొని అధికార పార్టీ నేతల చేతుల్లో కీలు బొమ్మలుగా వ్యవహరిస్తూ సంబంధిత అధికారులు నిరుపేద మహిళలపై అక్రమ కేసులు బణాయిస్తూ వారి ఉసురు తీస్తున్నారు. ఓ అధికార పార్టీ నాయకుడి ఒత్తిడి మేరకు అట్టి విషయం తెలియని ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం సభ్యుడిని మహిళలపై పిర్యాదు చేయాలని ఇబ్బందులకు గురి చేసిన సిఐపై సైతం సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికార పార్టీ నాయకులతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలు అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుని అధికారులు నీటి కోసం రోడ్డెక్కిన మహిళలపై అక్రమ కేసులు నమోదు చేయడం సబబు కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నీటి గోస తీర్చాల్సిన వారే వారిపై కేసులు నమోదు చేయడంపై స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం వేసవి కాల నేపథ్యంలో మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బహిరంగంగానే ప్రకయించి, నేడు త్రాగునీరు అడిగేందుకు వెళ్లిన మహిళలపై అక్రమ కేసులు నమోదు చేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు బాధ్యతగా ప్రజలకు త్రాగునీటి వసతులు కల్పించాలని, వారు నిద్రావస్థలో ఉంటూ త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను పట్టించుకోకపోని కారణంగానే మహిళలు ఆవేదన చెంది రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చేసిన తప్పులను సమర్థించుకునే ఉద్దేశ్యంతోనే మహిళలపై అక్రమ కేసులు నమోదు చేసేందుకు పన్నాగం పన్నారని, ఇప్పటికైనా నియోజకవర్గంలో త్రాగునీరు లేక అవస్థలు పడుతున్న ప్రజలకు నీటి వసతి కల్పించేందుకు నాయకులు అధికారులు కలిసి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


**- ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజలు ఎండాల్సిందేనా**

**- మద్దెల భవాని, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు**

చెన్నూరులో ప్రజలు త్రాగునీటి వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతుంటే అది చూసి చలించి పోరుబాట పడితే, వసతులు కల్పించాల్సిన నాయకులే తమపై అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత మాత్రాన ప్రజలు నీరు లేక ఎండిపోవాల్సిందేనా, నాయకుల తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికే తమతో పాటు వచ్చిన నిరుపేద మహిళలపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నాము. సాధారణ ప్రజలు పోలీస్ స్టేషన్లో అర్జీ పెట్టుకుంటే స్పందించని పోలీసులు తమపై కేసు నమోదు చేయడంలో మాత్రం ప్రత్యేక చొరవ చూపించడంలో అంతర్యం ఏంటో అర్థం కావడం లేదు. పదిహేనేళ్ల ఉద్యమంలో మేము కేసులకు భయపడిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా తమపై నమోదు చేయబడిన అక్రమ కేసులను కొట్టివేసి, నియోజకవర్గ ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి ఎమ్మెల్యే కృషి చేయాలి. లేని పక్షంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా నియోజకవర్గంలో ప్రతి గడపకు తిరుగుతూ, ప్రచారం నిర్వహిస్తాం.

## ఆపదలో అండగా నిలిచిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది




**మందమర్రి , మార్చి 24(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామానికి చెందిన దుర్కి కతెరసాల అనే వృద్ధుడు సండ్రోన్ పల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనంపై నుండి పడి తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అనారోగ్య సమస్యలతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వస్తూ ఎండ తీవ్రతకు గురై కింద పడటంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అటువైపుగా విధులు నిర్వహిస్తున్న మందమర్రి బ్లూ కోల్ట్స్ సిబ్బంది సురేందర్, గోపాల్ వెంటనే స్పందించి 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కతెరసాల కుటుంబ సభ్యులకు బంధువులకు గ్రామ పెద్దలకు సమాచారం అందించి ఆపద సమయంలో ఆపద్బాంధవులుగా నిలిచారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధిదీపాలు పట్టించుకోని అధికారులు





**నేరడిగొండ మార్చ్ 24 (ప్రజా జ్యోతి )** మండలంలోని గ్రామ పంచాయతీల పాలక మండళు రద్దు అయిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి వాంకిడి, నారాయణపూర్,ధార్మిక నగర్, గౌలిగూడ, గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలలో గత కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు నిరంత రాయంగా పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయని పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు, ప్రభుత్వం నిరంతరం విద్యుత్తు అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్న విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యపు ధోరణి వల్ల పంచాయతీల ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి, కానీ అలా జరగడం లేదు దీంతో గ్రామపంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి దరిమిలా పంచాయతీల ఆదాయాన్ని పెద్ద మొత్తంలో విద్యుత్ సంస్థలకు చెల్లించడం జరుగుతుంది, ఈ సమస్యపై అధికారులు స్పందించి గ్రామాలలోని వీధిలైట్లను రాత్రిపూట ఆన్ చేసి పగలుపూట ఆఫ్ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## డప్పు కొట్టి దరువేసిన ఎమ్మెల్యే: అనీల్ జాదవ్ ఇంటా హెూలీ సంబరాలు





**నేరడిగొండ మార్చి 24 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య రోజంతా హెూలీ సంబరాలలో పాల్గొన్న అనీల్ జాదవ్ అభిమానుల మధ్య ఆటపాటలతో డప్పుల దరువేస్తు కార్యకర్తలు అభిమానులతో కలిసి నృత్యం చేసి స్వీట్లు పంచి హెూలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు, హెూలీ శుభాకాంక్షలు తెలుపారు, కార్యకర్తలు అభిమానులు అందరూ ఐక్యమత్యంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుఖ సంతోషాలతో మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ పండగలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు, ఆయనతోపాటు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బాసర మండల బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ పార్టీకి బాసర మండలంలో భారీ జలక్
- పేద ప్రజల సంక్షేమం కొరకే పార్టీ మార్పు
- బాసర మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మణరావు
- బాసర మండల సర్పంచ్ల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి



**బాసర మార్చి 24 (ప్రజా జ్యోతి)** బాసర బాసర మండల అభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమం కొరకు పార్టీ మారామని బాసర మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మణరావు బాసర మండల సర్పంచ్ల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పార్టీ మారామని అన్నారు తెలంగాణ శిశు సంక్షేమ శాఖ మంత్రి అదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో బిఆర్ఎస్ నాయకులు చేరారు బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు బాసర మండల సర్పంచ్ల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి బాసర మండలం మాజీ ఎంపీపీ బాబురావు పటేల్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ రమేష్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లాపూర్ సుధాకర్ రావు కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ బాసర మాజీ ఉపసర్పంచ్ ఖలీల్ సీనియర్ నాయకులు అమృత్ పటేల్ శివాజీ పటేల్ దీపక్ ఫసి షాన్వాస్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క

- ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మంత్రికి వినతిపత్రం



**బాసర మార్చ్ 24 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి.సీతక్క. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు,ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేలు విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్. శ్రీహరి రావు ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం బాసర ఎలక్ట్రాన్ మీడియా నూతన కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమస్యలపై సితక్కకు వినతి పత్రాన్ని అందించారు. బాసరలో డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ పథకం ఇళ్ల పట్టాలు అందజేయాలని ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు. ధర్మారావు. అధ్యక్షుడు. మమ్మయి మహేందర్. ఉపాధ్యక్షుడు బండారి ఆనంద్ తోటి మీడియా మిత్రులు వినతి పత్రాన్ని సీతక్కకు అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించిన సీతక్క త్వరలోనే విలేకరుల అందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం




**మందమర్రి , మార్చి 24(ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ కేంద్రంలో బేతెస్థ మినిస్ట్రీస్ పాస్టర్ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మందమర్రి వీధుల్లో పిల్లలు, పెద్దలు ఆనందోత్సాహాలతో ఖర్జూర, కొబ్బరి మట్టలను పూలతో అలంకరించి ఊరేగింపుగా తిరుగుతూ దేవుని స్తుతించారు. ఈ సందర్భంగా పాస్టర్ జయపాల్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి, దైవ సందేశాలు అందజేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.

## సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయిలో ఆదిలాబాద్ జట్టుకి తృతీయ స్థానం



**నేరడిగొండ మార్చి 24 (ప్రజా జ్యోతి):** గత రెండు రోజుల నుండి నల్లగొండ జిల్లా ఆలేరు మండలంలో ఎనిమిదవ సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో అదిలాబాద్ బాలుర జట్టు సెమీ ఫైనల్ లో మెదక్ జట్టుపై 0 1 తేడాతో ఓటమి చెంది హనుమకొండ జట్టుపై 15 రన్నుల తేడాతో గెలిచి తృతీయ స్థానం కైవాసం చేసుకుందని సాఫ్ట్ బల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ తెలిపారు, కోచ్ అఖిల స్నేహ క్రీడాకారులు లను జిల్లా సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షుడు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించారు.

## బాసర గోదావరి నదిలో ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నం



**బాసర మార్చి 24 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది రైల్వే బ్రిడ్జి పై నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నంఅక్కడే స్నానం చేస్తూ గమనించిన బిదరెల్లి ఆంజనేయ స్వాములు వెంటనే బాసర ఎస్సై గణేష్ కు సమాచారం అందించిరు విశ్వనాత్ పటేల్, ప్రాణాలకు తెగించి గంగపుత్రుల సహాయం తో వ్యక్తి ని కాపాడిన పోలీసులు.నాందేడ్ జిల్లా కేంద్రానికి చెందిన సుభాష్ వాగ్మారే (52) గా గుర్తించిన బాసర పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్న బాసర పోలీసులు పాల్గొన్నారు.

## మంత్రికి విలేకరుల వినతిపత్రం



**బాసర మార్చి 24 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బాసర ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ సభ్యులు మంత్రిని కలిసి విలేకరుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ధర్మారావు అధ్యక్షుడు మహేందర్ ఉపాధ్యక్షుడు బండారి ఆనంద్ బత్తిరి ప్రసాద్ నాగేష్ హరిదాస్ భీమ్రావు రత్నల్లి రమేష్ రాజేందర్ రామేశ్వర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ దహన కార్యక్రమం



**నేరడిగొండ మార్చి 24 ( ప్రజా జ్యోతి)** మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం రాత్రి కామ దహన కార్యక్రమాలు సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు, నేరడిగొండలో వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో కామ దహనం నిర్వహించారు, ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే పాల్గొని, కిష్టాపూర్ లో గల గురు సాహెబ్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి కామ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆయనతోపాటు స్థానిక ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పత్తి మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

– రూ. 8 కోట్ల మేర ఆస్తి నష్టం

– – పత్తి మిల్లును పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి









**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 24 (ప్రజా జ్యోతి):** షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ కాటన్ జిన్నింగ్ %౭% ప్రెస్సింగ్ పత్తి మిల్లులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని దాదాపు రూ. 8 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించిన సంఘటన శనివారం అర్ధరాత్రి నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలో చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి నియోజకవర్గంలోని మాగనూరు మండలం దాసరిదొడ్డి రోడ్డం వద్ద వడ్వాట్ రోడ్డులోని బసవేశ్వర కాటన్ జిన్నింగ్ %౭% ప్రెస్సింగ్ పత్తి మిల్లులో షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడం జరిగింది. హైదరాబాద్ వెళ్లి తిరిగి తమ గ్రామానికి వెళ్తున్న వడ్వాట్ గ్రామానికి చెందిన వ్యక్తులు కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ముందుగా మఖ్తల్ ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మిల్లులో నుండి ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు ఎంత మాత్రం అదుపులోకి రాకపోవడంతో నారాయణపేట ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్న నారాయణపేట,మఖ్తల్ అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో నాలుగు గంటల పాటు నిర్విరామంగా శ్రమించి మంటలను ఆర్పి వేశారు. అప్పటికే భారీగా చెలరేగిన మంటల్లో మిల్లులో నిల్వ ఉంచిన పత్తి,పత్తి గింజలతో పాటు మిల్లు మిషనరీ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. మిల్లు యజమానులకు ఫోన్ చేసినప్పటికీ వారి నుండి ఆలస్యంగా సమాధానం రావడంతో అప్పటికే జరగాల్సిన నష్టమంత జరిగిపోయింది. ప్రమాద సంఘటన పోలీసులతో పాటు ఆ సమీపంలో ఉన్న ఓ రైస్ మిల్లు కార్మికులు గుర్తించి బాదితుడికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 8 కోట్ల నష్టం వాటిలినట్లు మిల్లు యజమాని దండే తమ్మన్న తెలిపారు. ఇట్టి అగ్ని ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాగనూర్ పోలీసులు తెలిపారు.

**కాటన్ మిల్లును పరశీలించిన ఎమ్మెల్యే**

విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం బసవేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి ప్రమాద సంఘటనను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి అండగా ఉంటామని అధైర్య పడ్డవద్దని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంబడి మాగనూరు వైస్ ఎంపిపి తిప్పయ్య, కాంగ్రెస్ నాయకులు రవీందర్,శివరాంరెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓ ఇంట్లో 12 తులాల బంగారం చోరీ

– చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 24 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని న్యూ రాఘవేంద్ర కాలనీలో విద్యుత్ శాఖలో పని చేస్తున్న మన్యంకొండ అనే ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి 12 తులాల బంగారం అపహరించిన ఘటన చోటుచేసుకుంది. ఎండాకాలం కావడంతో ఇంటి తలుపులు తెరిచి తలుపుకు అడ్డంగా కూలర్ పెట్టి కుటుంబసభ్యులతో కలిసి ఇంట్లోనే నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి ఫ్రిజ్ పైన ఉన్న బీరువా తలం తీసుకొని బీరువాను తెరిచి 12 తులాల బంగారం అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఉదయం నిద్రలేచిన తర్వాత చోరీ జరిగిన విషయం గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి చోరీ జరిగిన ఇంటిని సందర్శించి పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పాలమూరు కోసం కృషి చేస్తా: డికే అరుణ

– మార్నింగ్ వాక్ విత్ క్యాంపెయిన్ టాక్‌లో డీకే అరుణ



**మహబూబ్ నగర్ మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డికే అరుణమ్మ ప్రచారం లో తనదైన శైలి లో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థులకు అంతు చిక్కని రీతిలో థింక్ డిఫరెంట్ అంటున్నారు. తాజాగా ఆది వారం మహబూబ్ నగర్ బాయ్స్ జూనియర్ కాలేజీ మైదానం లో స్థానికులు, బిజెపి నాయకులూ కార్యకర్తలతో కలిసి మార్నింగ్ వాక్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈసారి తనకు సపోర్ట్ చేసి ఎంపి గా గెలిపించాలని కోరారు. బాయ్స్ కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ ను, మహిళలను, చిన్నారులను పలకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్ మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా కేంద్రంలోని షాలీమార్ ఫంక్షన్ హాల్ లో ఎం ఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు హాదీ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, ఎన్ పి వెంకటేష్, జాకీర్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, జాబేరిబిన్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగలో పోలీస్ నిబంధనలు పాటించాలి

– ఎస్సై చంద్రకాంత్ సూచనలు



**మానవపాడు, (ప్రజా జ్యోతి) మార్చి 24.** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని ప్రజలు యువకులు హోలీ పండుగను పోలీసుల సూచనలు పాటిస్తు జరుపు కోవాలని మండల ఎస్సై చంద్రకాంత్ కోరారు. ఆయన మాట్లాడుతూ.. సోమవారం జరుపుకునే హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల పరిధిలోని ప్రధాన చౌరస్తాలలో నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువకులు హోలీ ఆడేటప్పుడు కెమికల్స్ కు రసాయన కలర్స్ ను వాడరాదని, యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై రష్ డ్రైవింగ్ చేయరాదని,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలి రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యపానం సేవించి వివాహనాలు నడప రాదని ఎస్సై చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల ముందు ప్రతి పక్షాలపై కేంద్రం వేట

– సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజు




**అలంపూర్ (ప్రజా జ్యోతి) మార్చి 24:** పార్లమెంట్ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రతి పక్ష పార్టీలను దెబ్బ తీసేందుకు ఈడి, సి బి ఐ లను ఉపయోగిస్తోందనీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి రాజు మండల కార్యదర్శి బి నరసింహ విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయంలో ఆదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు జి.రాజు,మండల కార్యదర్శి బి. నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా దేశంలోని ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రతి పక్ష నేతలను స్కాముల పేరుతో అరెస్ట్ చేసి వారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం అనేది దుర్మార్గమైన చర్య అని అన్నారు. సాక్షాత్తు అధికారంలో వున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ ను లిక్కర్ స్కాం చేశాడని అరెస్టు చేయడం దేశ చరిత్రలో మొదటి సారని, సరైన ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆప్ పార్టీ జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకిరావడం బిజెపి పార్టీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. ఎన్నికల వేళ అధికార పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వేల కోట్ల రూపాయలు లబ్ధి పొందడమే కాకుండా ప్రతి పక్ష పార్టీల ఎలక్ట్రోరల్ బాండ్లను సీజ్ చేసి ఆ పార్టీలను ఆర్థికంగా దెబ్బకొట్టడం కేంద్ర ప్రభుత్వం చేసే కుట్రలో భాగమని విమర్శించారు. దేశ వ్యాప్తంగా మతం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకుని అధికారంలోకి రావడానికి ముందుగానే ఎన్డిఎకు 400 స్థానాలు వస్తాయని ప్రచార ఆర్భాటాలు చేస్తోందని,మళ్ళీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని మారుస్తామనే అధికార బిజెపి మంత్రుల మాటలు నిజమవుతాయానీ అన్నారు. అలా జరిగితే దేశ ప్రజలు బానిసత్వంలో కి వెళతారని అన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అయా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నాయకులు సర్వే నిర్వహించి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ముఖ్యంగా వరదల తర్వాత వరద ప్లాట్ల పంపిణీ చేయలేదని,ప్లాట్ల లే అవుట్ వేసిన ప్లాట్లు ఇవ్వలేదని,ఆయా ఏరియాల్లో సిసి రోడ్లు వేయడానికి కోట్ల రూపాయల ఖర్చు చేసిన పూర్తి స్థాయిలో సిసి రోడ్లు వేయలేదని అన్నారు. అంతర్గత రోడ్లు ఇతర సమస్యలు అలాగే వున్నాయని వాటి పై ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు కె.నాగరాజు పాల్గొన్నారు.

# ఉపాధి హామీకూలీలకు వసతులు కరువు





**కంగ్టి , మార్చి 24(ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన కంగ్టితో పాటు బోర్గి, దెగుల్వాడి, నాగూర్, తడ్కల్, చప్టా (కే) గ్రామాలతో పాటు పలు తాండల్లో సైతం గత మూడు వారాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత తీవ్రంగా ఉండడంతో కూలీలు ఎండకు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు పనిప్రదేశంలో నీడ పట్టలు, (టెంట్లు )మంచి నీళ్లు ఫస్ట్ఎయిడ్స్ కిట్లు అందుబాటులో లేకపోవడంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 7600ల జాబ్ కార్డులుకలిగి ఉన్న కూలీలు ఉండగా అందులో 3700ల మంది కూలీలు పనిచేస్తున్నట్లు అధికారులు చెపుతున్నారు. అయితే పని ప్రదేశంలో నీడను ఏర్పాటు చేసుకోవడానికి పట్టలు, టెంట్లు ఏర్పాటు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో 2016లొ ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు నిడకోసం పట్టలు, పంపిణి చేశారు. ప్రస్తుతం ఏ గ్రామాల్లో కూడ కూలీల గురించి పట్టించు కునేవారు లేరని అంటున్నారు. కూలీలు మంచినీళ్లు ఇంటినుండి తీసుకుని వెళ్తున్నారు. అవి కొద్దిసేపటికి అయిపోవడంతో గత్యంతరం లేక పని అయిపోయేవరకు అలాగే ఉంటున్నట్లు తెలిపారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో వసతులు లేకపోవడంతో చెట్ల నీడకింద సేదతిరుతున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశానికి అధికారులు సందర్శించడానికి వెళితే వారు సైతం చెట్లకింద నిలబడి కూలీలకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనిప్రదేశంలో అన్ని వసతులు కల్పించాలని కోరుతున్నారు.

**వివరణ:**

ఈ విషయంలో ఎంపీడీవో ను సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో ఏపివో, నర్సింలు ను వివరణ కోరగా. గతంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో అన్ని వసతులు ఉండేవి గత కొన్నిరోజులుగా ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించడం లేదు వచ్చే నెల ఏప్రిల్ నుండి గ్రామపంచాయతీ నుండి ఇద్దరు కూలీలను త్రాగు నీటి కొరకు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

# నా ఊపిరి ఉన్నంత వరకు కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీతోనే నా ప్రయాణం

– గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు యాదగిరి



**అల్లాదుర్గం మార్చ్ 24 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చీలపల్లి యాదగిరి మాట్లాడుతూ నాకు మిషన్ భగీరథ తో త్రాగడానికి మంచినీరు తినడానికి 35%న్త్రం% బియ్యాన్నిచెల్లెలి పెళ్లికి కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టురైతుబంధు అమ్మ కి కంటి వెలుగు అమ్మ కి అసారా పింఛన్ గొల్ల కురుమ లకు గొర్రెల పంపిణీ 175000రూపాయలు ఇచ్చిన కెసిఆర్ మా కుటుంబానికి శ్రీరామ రక్ష అని మా కుటుంబానికి గృహలక్ష్మి ఇచ్చేతరుణంలో ప్రభుత్వం తారుమారు కావడం జరిగింది. కానీ మీరు చేసినా ఈ పథకాలు మిము ఎప్పటికీ మర్చిపోలేము అని ఆయన అన్నారు. ఇప్పుడు జరిగే ఎలక్షన్ లో బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని అన్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నల్ల సంజీవరెడ్డి

**శేరిలింగంపల్లి, మార్చ్ మార్చ్ 24(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షునిగా నల్ల సంజీవ రెడ్డిని నియమించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి,టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి,డీసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గౌరవ చల్లా నర్సింహ్మారెడ్డి కి శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి గౌరవ వి జగదీశ్వర్ గౌడ్ కి తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన నల్ల సంజీవ రెడ్డి.



## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్ వినోద్ కుమార్‌కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్ మార్చి 24 ( ప్రజా జ్యోతి బ్యూరో )** సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయన నివాసంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ శుభాకాంక్షలు తెలిపారు. వినోద్ కుమార్ ను పూలమాలలు, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. వినోద్ కుమార్ భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

## బగలాముఖీ శక్తిపీఠంలో బగలా అష్టోత్తర నామార్చనలు

– అమ్మవారికి ఆదివారం మహాపూజలు
– అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు
– పెద్దగోని లింగయ్య గౌడ్ అంజమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం





**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల కేంద్రంలో ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా, దేశంలోనే మొట్టమొదటిసారిగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో బగలాముఖీ ట్రస్ట్ సహకారంతో, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర ఆధ్వర్యంలో అనతికాలంలోనే నిర్మితమైన అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శక్తిపీఠం,తనను నమ్మిన భక్తులకు ఎలాంటి అవరోదాలు ఎదురుకాకుండా,తన భక్తులకున్న ప్రతిభంధకాలను తొలగించే అమ్మవారు శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం అమ్మవారికి బగలా అష్టోత్తర నామార్చనలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషపూజలు, మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారిని పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి పీతవర్ణ పుష్పాలు, పలు రకాల ఫలాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించడమే కాకుండా అమ్మవారికి శ్రీసూక్త, శతసహస్ర నామార్చనలతో పాటు అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగినది. పలు జిల్లాల నుండి భక్తులు,అమ్మవారి భక్తులు విచ్చేసి బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి మొక్కలు చెల్లించుకోవడం జరిగినది. అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేయడం జరిగినది. పౌర్ణమి సందర్భంగా పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమంలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ,ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగౌని సూర్యం కుమార్,విశ్వశ్రీ చాంబర్ లిఖిత, నల్లవల్లి శ్రీనివాస్,రాజేందర్ రెడ్డి, అడ్వకేట్ హనుమంత్,కొంతంపల్లి సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం

– నుల్కా మాణిక్ రావు



**జహీరాబాద్, మార్చ్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రీడాలతో మానసిక ఉల్లాసం లభిస్తుంది అని యువ నాయకులు నుల్కా మాణిక్ రావు అన్నారు. ఆదివారం మచునూరు గ్రామంలో ప్రెడ్స్ క్రికెట్ టోర్నీమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వ హించడంతో యువకుల సృజనాత్మ కతను వెలికితీయడం కోసం యువతను మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడ కోసం టోర్నీమెంట్ ఎంతో ఉపయోగ పడుతుంది అన్నారు. నేటి యువత నేటి యువతరం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు యువకులు బంగారు భవిష్యత్తు కోసం కుటుంబ సభ్యుల కోసం మత్తు పదాలకు బానిస కాకూడదని వాటికి దూరంగా ఉండాలని అన్నారు. నేటి యువతరం చెడు మార్గంలో ఉన్న యువతరానికి మంచి మార్గంలో నడిచేందుకు చైతన్యం చేయాలని అన్నారు. క్రీడల్లో హోతి బి క్రికెట్ టీమ్ విన్నర్ గా మచునూర్ టీమ్ రన్నర్ గా నిలిచింది. విన్నర్ టీమ్ కు బహుమతి ని నుల్కా మాణిక్ రావు చేతుల మీదుగా అందజేశారు. రన్నర్ టీమ్ మచునూర్ కు పాస్టర్ టి రాజుకుమార్ చేతులమీదుగా మ్యాన్ ఆఫ్ ది సీరీస్ గా డి దినకర్ చేతుల మీదుగా అందజేశారు. ఆర్గనైజర్ లు ఎర్ర రాజు దినకర్, మనగారి అనిల్, ఎన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీమెంట్ పోటీలు నిర్వహించారు.

## ప్రశాంతమైన వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలి

✻ ఎస్సై గోదారి రాజకుమార్



ఎల్కతుర్తి, మార్చి 24 (ప్రజా జ్యోతి ): ప్రశాంతమైన వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజకుమార్ మండల ప్రజలకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ప్రజలకు ఎస్సై గోదారి రాజకుమార్ హోలీ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరదాకు గ్రామాల్లోని చెరువులు, కుంటలు,,ఎస్ఆరెస్పీ కెనాల్ కాల్వలలో ఈతకు వెళ్లకుడదని పోలీసువారి తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పండుగ సమయంలో ఆనందంగా గడపాల్సిన సమయంలో సరదా కోసం ఈతకు వెళితే ప్రమాదాలు జరిగే అవకాశం కున్నందున ప్రజ లందరూ జాగ్రత్త వహించాలని సూచించారు. కెనాల్ వద్ద భద్రత ఏర్పాటు చేస్తాం అని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు ఒక్కపూట తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులు , చెరువులు, కుంట లు, బావుల వైపు ఈత కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉండడం వలన ఇళ్లల్లోనే ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు కెమికల్స్ రంగులతో అప్రమత్తంగా ఉండాలి సహజ సిద్ధమైన రంగులు వాడుకోవాలని కోరారు.కెమికల్స్ కలిపిన రంగులను వాడ టం వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిఎస్ఆర్



**శాయంపేట మార్చి 24 ప్రజా జ్యోతి:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం తన సమక్షంలో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెంది న మాజీ ఎంపీటీసీ సభ్యులు తరాల రాజమౌళి మరియు మాజీ వార్డు మెంబర్ తరాల పెద్ద మొగిలి తరాల బిక్షపతి వీరన్న ఆరే స్వామి ఆరే రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యక ర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వాంకు డోత్ జగన్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రగూడెంలో ఘనంగా ముగిసిన దుర్గామాత ఉత్సవాలు



**రఘునాథపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం లోని రామచంద్ర గూడెంలో రెండు రోజులపాటు నిర్వహించిన దుర్గా మాత ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శనివారం అర్ధరాత్రి దాటాక దుర్గామాతకు ఊరంతా కలిసి డబ్బు చప్పుళ్ళు శివసత్తులు పూనకాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. తెల్లవారే దాకా ఆలయం వద్ద డుబ్బులోన చెప్పిన కథలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఆదివారం ఉదయాన్నే డబ్బులు ఆలయం వద్ద గావు పట్టడంతో గ్రామస్తులు కోళ్లు. యాటలు బలిచ్చారు మధ్యాహ్నం దుర్గామాతకు ప్రతి ఇంటి నుంచి మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో ఒడిబియ్యం పోసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు చల్లగా ఉండాలని పిల్లలు అందరూ బాగుండాలని దేవతను వేడుకున్నారు. బంధువులతో ఊరంతా సందడిగా మారింది కార్యక్రమంలో పయ్యావుల లావణ్య కుమార్ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

## అనుమతులు లేకుండా మట్టి తవ్విన జెసిపి వెహికల్ సీజ్



**శాయంపేట మార్చి 24 ప్రజా జ్యోతి :** మండలంలోని వసంతపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మ కుంట చెరువులోని మట్టిని ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా జెసిపి సహాయం తో తోడుతున్నారని నమ్మదగిన సమాచారం పోలీసు వారికి తెలియక స్థానిక ఎస్సై ప్రమో ద్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి చెరువులో అనుమతి లేకుండా మట్టి ని తీస్తున్న జెసిపిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి తహసిల్దార్ కి అప్పగించామని తెలిపారు.

## గీత కార్మికుడు చెట్టుపైనుండి పడి తీవ్ర గాయాలు



**టేకుమట్ల మార్చి 24 ప్రజాజ్యోతి న్యూస్** మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు రేక్కాడితే గాని డొక్కాడని ఎరుకొండ రామస్వామి గౌడ్ రోజువారి లెక్క తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీసుకు రావడానికి పోయి మోకుజారి చెట్టు పైనుండి కింద పడిపోగా తీవ్ర గాయాలు అయినాయి కుటుంబ సభ్యులు హన్మకొండ హాస్పటల్ కి తీసుకపోయినారు.

# వందరోజుల పాలనలో వైఫల్యం




**తొర్రూరు, మార్చి 24 ( ప్రజా జ్యోతి ):** వంద రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు.ఈరోజు తొర్రూరు లో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ సాధ్యం కాని హామీలను ఇచ్చి రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఝాన్సీ,యశస్విని ల నాయకత్వం పై విశ్వాసం రోజు రోజుకు తగ్గిపోతుంది అని,దొర పాలన పోయి దొరసాని పాలన వచ్చింది అని, పాలకుర్తి ప్రజలు పెనం మీదినుంచి పొయ్యి లో పడ్డట్లయిందని ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలుకెళ్ళడం ఖాయమని, తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వరంగల్ పార్లమెంటు సీటును రెండు లక్షల మెజారిటీ తో బీజేపీ గెలువబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు.ఈనెల 27న తొర్రూరు లో బీజేపీ లో వివిధ పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు, కౌన్సిలర్ లు,ఆయా పార్టీల జిల్లా,మండల నాయకులు పెద్ద ఎత్తున చేరుతున్నారని తెలిపారు.రాబోవు తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కన్నయ్య, జిల్లా నాయకులు రంగు రాములు, సాయిని ఝాన్సీ, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బేడ బుడగజంగం జాతీయ నాయకులు కిన్నెర యాదగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మంగళపళ్ళి యాకయ్య, జిల్లా,మండల నాయకులు నవీన్ రెడ్డి ,గడల శేఖర్, గట్ల భరత్, నూనె అనిల్,యువ మోర్చా అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్,శక్తి కేంద్రం ఇంచార్జీలు విజయ్ కుమార్,వినయ్ శర్మ, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్ కుమార్, యువ మోర్చా అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,బూత్ కమిటీ అధ్యక్షులు గంధం రాజు, శ్రీనాథ్, సంతోష్, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్, రాజేందర్, విశాల్,తేజస్,రాజ్ కుమార్, నాగేష్, జగదీష్, సందీప్ ,దేవరుప్పుల మండల అధ్యక్షులు కాసాని సత్తెన్న,నర్సింహ చారి, సోషల్ మీడియా కన్వీనర్ లు శివ,భాస్కరా చారి, రూరల్ మండలం ఉపాధ్యక్షులు విష్ణు, కార్యదర్శి గట్టు రాంబాబు ,సిహెచ్ రాజు కార్తీక్ సతీష్, సంతోష్ , గణేష్, సుమన్ , తూర్పాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ పండుగను నిర్వహించుకోవాలి




జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి బ్యూరో మార్చి 24 (ప్రజా జ్యోతి):** జిల్లా ప్రజలు హోలీ పడుగను ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు. యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు.వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లవద్దని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.

# గీత సారాంశం మోక్ష మార్గము



**రఘునాథపల్లి, మార్చి 24 (ప్రజాజ్యోతి)** రఘునాథ పల్లి మండలం వెల్ది గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ, జనగామ కమిటీ, చేర్యాల కమిటీ ల సభ్యులు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక గ్రంథాలను అందరికీ పరిచయం చేశారు. ముక్తి పొందాలంటే భగవద్గీత లో భగవంతుడు చెప్పిన ధర్మ యుక్తమైన కర్మయోగం, మరియు బ్రహ్మ యోగాల ద్వారా సాధ్యమని.ఒక వేళ ఆ రెండు యోగాలు ఆచరించటం నీకు కుదరకపోతే అనగా సమర్ధత లేకపోతే భక్తియోగం పదవ శ్లోకం లో చెప్పిన ప్రకారం శ్రీకృష్ణ భగవానుడు నా కొరకు పనులు చేస్తే అనగా నా యొక్క పనులు చేస్తే తద్వారా బుద్ధి యోగాన్ని ప్రసాదించి.బుద్ధి ద్వారా యోగాలను ఆచరింపచేసి ముక్తిని ప్రసాదిస్తాడు అని చెప్పాడు.. ఆయన మాట ప్రకారం దేవుని పనులైన ధర్మాలను తెలియ చేసే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ, జనగామ కమిటీ , చేర్యాల కమిటీ ల శ్రీకృష్ణ భక్తులు దేవేంద్ర, రామరాజు, భాస్కర్, శంకర్, యాదగిరి, ఉపేందర్, శ్రీ వాత్సవ్, లత, రాజేశ్వరి, సక్కుబాయి, కవిత పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

ఆలయ ఛైర్మెన్ ముల్కనూర్. బిక్షపతి.



**రేగొండ (ప్రజా జ్యోతి )**రేగొండ మండలంలో ని ప్రసిద్ధ దేవాలయమైన కొడవటంచ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రేపు హోలీ పండుగ రోజున హోమ, బలిహరణం మధ్యాహ్నం పూర్ణహుతి, సాయంత్రం.5 గంటలకు బోనములు తిరుగు టతో జాతర ప్రారంభమవుతుంది. అదేవిదంగా సాయంత్రం 6గంటలకు పెద్ద రథోత్సవం తిరుగుట తో స్వామి వారిని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు కల్పించామని,వాహనాలను పోలీస్ వారు సూచించిన స్థలంలోనేపార్కింగ్ చేయాలని, ప్లాస్టిక్ ను నిషేదించాలని దీనికి భక్తులందరు సహకరించాలని ఆలయ ఛైర్మెన్ ముల్కనూర్. బిక్షపతి తెలియజేసారు

## గోవు పూజచేసి లేగకు నామకరణంచేసిన దంపతులు



**రేగొండ (ప్రజా జ్యోతి )** రేగొండ మండల కేంద్రానికి చెందిన పెద్దపెల్లి. లావణ్య ఓదెల మల్లయ్య అను దంపతులు తన ఇంట్లో పెంచుకుంటున్న అవుకు పూజచేసి అవుకు పుట్టిన లేగకు మహాలక్ష్మి అనే నామకరణం చేయడం జరిగింది. అందరి బంధువులను పిలిచి పెద్ద ఎత్తున లేగకు నామకరణం, డోలారోహనం కార్యక్రమం చేసారు .అయన మాట్లాడుతూ ఈ రోజుల్లో గోమాత తన బిడ్డ లేగ దూడకు ఇలాంటి కార్యక్రమం చేయడం మా అదృష్టం గా భావితున్నామని గోమాతని రక్షించాలని తెలియజేసారు.

## ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

ఎస్సై కె ప్రసాద్

**భూపాలపల్లి బ్యూరో మార్చి 24 (ప్రజా జ్యోతి)** ప్రజలు హోలీని ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని ఎస్సై కె ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని అయన సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం నేరమని పేర్కొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు మృతి




**మొగుళ్లపల్లి, మార్చి 24(ప్రజాజ్యోతి):** మొగుళ్ళ పల్లి మండలకేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తంగళ్ళపల్లి రాజు అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గతంలో పలు పత్రికలలో పాత్రికేయుడుగా సేవలను అందించారు. ఆయనకు కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన భౌతిక దేహానికి మాజీ రైతు రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సివిల్ కోర్టు జడ్జి చిలుకమారి పంచాక్షరీ, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్,టేకుమట్ల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నరసింగరావు, మాజీ సర్పంచ్ లు ధర్మారావు, అరవింద్ రెడ్డి ,రాజేందర్ రెడ్డి, రాములు,చంద్రమౌళి, నాయకులు పున్నం చందర్ రావు, రాజు మండలాల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## టి ఎం పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంగళపల్లి



**మొగుళ్ళపల్లి, మార్చి 24(ప్రజాజ్యోతి):** తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా మంగళపల్లి శ్రీనివాస్ మాదిగను నియమించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రామచంద్ర మాదిగ తెలిపారు. హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్య క్షులు గారే వెంకటేష్ మాదిగ పాల్గొని ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ ను ఎన్నుకున్నారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ ఉద్యమకారుడు మాదిగ హక్కుల కోసం జాతి ప్రయోజనాల కోసం గత 20 సంవత్సరాల నుండి పోరాడుతున్నారన్నారు అనంతరం. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేష్ మాదిగకు అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర రామచంద్ర మాదిగకు ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ బాధ్యతను తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యా యం జరిగే విధంగా ఏబిసిడి వర్గీకరణ కోసం వర్గీకరణ జరిగేంతవరకు నిరంతరం పోరా టం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి భాను అన్న మాదిగ, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయ్య మాదిగ, రాజన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ జరుపుకోవాలి: ఎస్సై ప్రసాద్



**టేకుమట్ల మార్చి 24 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని ప్రజానీకం హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని స్థానిక ఎస్సై ప్రసాద్ కోరారు. యువకులు, పిల్లలు చెరువుల్లో బావుల్లోకి ఈతకు వెళ్ళొద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్డు పై, హోలీ పండుగ జరుపుకోవద్దని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్.మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**చిట్యాల మార్చి 24 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ మండలంలోని నైన్ పాక క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన భూక్య సమ్మలాల్, హట్కారి రాజేష్ లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**చిట్యాల మార్చి 24 ( ప్రజా జ్యోతి)** మండలంలోని జడల్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 2001-02 పదవ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాలు బోదించిన గురువులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. ఒక్కో విద్యార్థి తన చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గుర్తు చేశారు. ఒక్కొక్కరి అనుభవాలను వివరించారు. స్నేహితులందరూ కలిసి ఒకరినొకరు కలిసి ఉండాలని ఆపదలో ఉన్న స్నేహితులకు ఆర్థిక భరోసాగా నిలవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు శ్రీరాముల బుచ్చయ్య, దొర్ల సమ్మిరెడ్డి, బోనాల సంధ్యారాణి, రాహుల్, కామిడీ సతీష్ రెడ్డి, పద్మ, నరసయ్య, గంజి రవీందర్ ,నరసింహ స్వామి, పూర్వ విద్యార్థులు మోకిడి సతీష్, నల్ల సురేష్ రెడ్డి, పాడి రమణారెడ్డి, బండి సతీష్, సురేష్ ,బండారి సతీష్, అజ్మీర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతత వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

✻ ఎస్సై ప్రమోద్ కుమార్



**శాయంపేట మార్చి 24 ప్రజా జ్యోతి :** ప్రశాంతత వాతావరణంలో హోలీని జరుపుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎవరు కూడా ఎలాంటి గొడవలు చేయకుండా హోలీని సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి బావుల వద్దకు చెరువుల వద్దకు ఈతకు వెళ్లి వారి కుటుంబం లో విషాద ఛాయలు నింపరాదనీ, ఎస్సై తెలిపారు.

## కొండ మల్లేపల్లి మండల ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు

**దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఎంపీపీ కొండమల్లేపల్లి**

కొండ మల్లేపల్లి మార్చి 24 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రజలందరికి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హోలీ పండుగ స్వాగతం పలుకుతుందని రేఖా శ్రీధర్ రెడ్డి అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హోలీ రూపంలో స్వాగతం పలికే భారతీయ





సంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## తొగర్రాయి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

కోదాడ టౌన్ మార్చి 24 ( ప్రజా జ్యోతి) కోదాడ మండలం, తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం స్వామివారికి నవ కలశ స్నపనం పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం జరిపి 9





కళాశాలలో పంచామృతాలు, పవిత్ర నదీ జలాలు సుగంధ ద్రవ్యాలు నింపి స్వామివారి ఉత్సవమూర్తులకు మూల మూర్తులకు అభిషేకము జరిపారు. వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అభిషేకం తరువాత స్వామివారికి దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు - జ్యోతి దంపతులు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం దీక్షాధారణ అంకురార్పణ ధ్వజపట ఆదివాసము తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. రేపు హోలీ పౌర్ణమి రాత్రి స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు - సంధ్య, నందుల శాస్త్రి, హనుమంతరావు, కమిటీ, శ్రీధర్, లక్ష్మీ నరసింహారావు, సభ్యులు ఏడుకొండలు, సింగరయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.

**:-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.**

మునగాల మార్చి 24 (ప్రజా జ్యోతి):- మునగాల మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి (75) ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన పార్థివ దేహం పై పార్టీ జెండా కండువా



కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని నారాయణ గూడెం గ్రామంలో పార్టీ బలోపేతానికి గ్రామ అభివృద్ధికి రామిరెడ్డి ఎంతగానో కృషి చేశారని మునగాల నుండి వయా నారాయణగూడ మీదుగా నడిగూడెం వరకు రోడ్డు నిర్మించడానికి రామిరెడ్డి ఎంతగానో కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, నారాయణ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో మండలంలో మట్టల ఆదివారం వేడుకలు

నాగారం ఏప్రిల్ 24. ప్రజా జ్యోతి. నాగారం మండల పరిధిలోన్ని వర్ధమానుకోట ఈటూరు పేర బోయినగూడెం పస్తాల పనిగిరి గ్రామంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించినారు. పనిగిరి గ్రామంలోని బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ చర్చి సంఘం సభ్యులు మరియు సంఘ కాపరి జి రత్నాకర్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించినారు. సంఘ కాపరి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు యెరూషలేము పట్టణానికి ప్రవేశించిన ఈ శుభ దినాన్ని పురస్కరించుకొని మట్టల ఆదివారాన్ని వేడుకలను జరుపుకుంటారని అన్నారు.ఏసుక్రీస్తు ఎవరైతే శాంతి సమాధానం వివిధ రకాల బాధలు పడుతున్న వారిని రక్షించి.



సంతోషం ప్రేమ కలిగిన వారే ఉండాలని ఏసు ప్రభువు భూమికి వచ్చారన్నారు. అందరూ మారుమనస్సు పొంది రక్షణ పొందాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలోని హై స్కూల్ నుండి మట్టలు పట్టుకొని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించినారు. వర్ధమాన కోట చర్చిలో పాస్టర్ అశోక్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్. కర్నే మాణిక్యం. గొడిశాల అనిల్. వినోద్. యట భాస్కర్. గోరంట్ల సామేలు. చిలుకూరి చిలుకూరి కిరణ్.వేమల్ల ప్రకాష్. జక్కుల రాజు. ఉయ్యాల సుదర్శన్. బిక్షం. యాకూబ్. మెట్టు మహేష్. సాయిబాబు. సాగర్. సి ఎస్ ఐ సంఘం సభ్యురాలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# హోలీ ఆనందాల కేళి

**-నేడు హోలీ పండుగ**

**-రంగుల కొనుగోళ్లతో దుకాణాల వద్ద సందడి**

**-సహజరంగులు వినియోగించాలని పర్యావరణవేత్తల సూచన**

**-పలుచోట్ల కామ దహనాలు**

నిడమనూరు,మార్చి 24(ప్రజాజ్యోతి): రంగుల పండుగకు వేళైంది.. చిన్నా పెద్ద, ఆడా మగ తారతమ్యం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోనున్నది. హోలీ.. హోలీల రంగ హోలీ.. చెమ్మకేళిల హోలీ.. అని పాడుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. కామదహనాలను వాడవాడలా నిర్వహించారు. వాలీల రంగ హోలీ చమ్మకేళిరె హోలీ.. అంటూ రంగుల పండుగను ఆనందోత్సవాల మధ్య చిన్నా పెద్దా తేడాలేకుండా జరుపుకొంటారు. పల్లె, పట్టణం, గల్లీ, వాడా ఎక్కడైనా ఈ రంగుల పండుగను జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ పండుగ కేవలం రంగులకే కాకుండా దావత్‌లకు కూడా పెద్ద పండుగనే. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడుపుతారు. ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజు ఈ పండుగ వస్తుంది.



-పురాణ కథల ప్రకారం..

ఈ పండుగ గురించి పురాణాలలో అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. పూర్వం రాక్షసరాజైన హిరణ్యకశిపుని కొడుకు ప్రహ్లాదుడు విష్ణుభక్తుడు కావడంతో తన శత్రువైన విష్ణుమూర్తిని కొలవడం ఇష్టం లేని హిరణ్యకశిపుడు తన కొడుకుని చంపడానికి ఆయన చేసిన ప్రయత్నాలన్నీ విఫలం ఐనాయి. దాంతో తన చెల్లెలు హోలికను పిలిచి ఒక వస్త్రం ఇచ్చి దీన్ని కప్పుకొని ప్రహ్లాదుడిని తీసుకొని మంటల్లో దూకమన్నాడు. హోలిక కప్పుకున్న వస్త్రం గాలికి కొట్టుకు పోయింది దానితో హోలిక మంటల్లో తగలబడిపోయింది. శ్రీమహావిష్ణువు అనుగ్రహం వలన ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడ్డాడు. హోలిక దహనానికి గుర్తుగా మనం హోలీ పండుగను జరుపుకుంటున్నాం. దక్షయజ్ఞం సమయంలో అగ్నికి ఆహుతి అయిన సతీదేవి వియోగాన్ని భరించలేకపోయిన పరమేశ్వరుడు హిమాలయాల్లో తపో దీక్షలో ఉండగా మన్మధుడు పూలబాణం వేసి దీక్ష భగ్నం చేశాడు. ఆగ్రహించిన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథుడిని (కాముడు) భస్మం చేశాడు. రతీదేవి కోరికమేరకు మన్మధుని బతికించి ఎవరికీ కనపడకుండా కేవలం రతీదేవికి మాత్రమే కనిపిస్తాడని వరమిచ్చాడు. కామ దహనం చేసిన తర్వాత రోజున హోలీని జరుపుకుంటున్నాం.

శ్రీకృష్ణుని నల్ల వాడని రాధ హేళన చేయగా ఆమెను ఆటపట్టించడానికి సరదాగా రంగులు పూస్తూ గోపికలతో పాటు రంగుల పండుగ జరుపుకున్నట్లు పురాగాథల ద్వారా తెలుస్తుంది. మనలో ఉన్న చెడును దహనం చేసి నిర్మలమైన స్వచ్ఛమైన మనసుతో ఎదుటి వారికి ప్రేమను పంచడం వారితో సంతోషాలు పంచుకోవడం ఇందులోని పరమార్థం.హోలీ పండుగకు సంబంధించి హాలుని గాథా సప్తశతిలో పాల్గుణ ఉత్సవం, మధనోత్సవం అని, దండి దశకుమార చరిత్రలో వసంతోత్సవం అనే పేర్లు దానికి సంబంధించిన వర్ణణ మనకు కనిపిస్తుంది..

-కామదహనం..

హోలీ పండుగ ముందు రోజు రాత్రి అన్ని గ్రామాల్లోని రహదారుల వద్ద పిడకలు, కట్టెలు పేర్చి కాముడిని దహనం చేస్తారు. ఆ మరుసటి రోజు హోలీ పండుగ జరుపుకొంటారు. గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మక్కలు, శనగలు, ఇతర ధాన్యాలు సేకరించి, కొత్త కుండలో వేసి ఉడకబెడుతారు. కామదహనం చుట్టూ వేస్తూ నీటిని పోస్తారు. మరుసటి రోజు కాముని బూడిదను ఇంటికి తీసుకెళ్తారు. ఇదో అనవాయితీ. హోలీ పండుగ రోజు వదినా మరదళ్లు, బావా బామ్మరుదులు, వరుసైన వారు రంగులు చల్లుకుంటారు.

-జాజిరి.. జాజిరా

కామదహనాన్ని పురస్కరించుకుని జాజిరి.. జాజిరా.. అంటూ హోలీ పాటలు పాడుతూ గ్రామాల్లో చిన్నారులు కోలలు ఆడుతూ వీధుల్లో తిరుగుతూ చందాలు తీసుకుంటారు. కామదహనం నాడు ఆ కోలలను ఒక్కచోట చేర్చి, మన్మథున్ని ప్రతిమను తయారు చేసి, కామదహనం చేస్తారు. మరుసటి రోజు హోలీలె రంగ హోలీ అంటూ మహిళలు చప్పట్లు కొడుతూ ఇండ్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు వెళ్లి చందాలు తీసుకుంటారు.

-సహజ రంగులు ఆరోగ్యకరం..

సహజ సిద్ధమైన వాటికి బదులుగా కెమికల్స్‌తో కూడిన రంగులతో పండుగ జరుపుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కెమికల్స్ కలిసిన రంగుల వాడకంతో చర్మం ఎర్రబడడం, దద్దుర్లు రావడం, తిమ్మిర్లతో పాటు కండ్లలో పడితే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే జాగ్రత్తలు పాటించి హోలీ పండుగను జరుపుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గతంలో మోదుగ, బంతి, కుసుమ పూల నుంచి పసుపు రంగు, గోరింటాకు నుంచి ఆకుపచ్చ రంగు, ఎర్రచందనం, జాప్రా మొక్కల నుంచి ఎరుపు రంగు, వాయిల్ ఆకుల నుంచి నలుపు రంగును తయారు చేసేవారు. వీటి ఆకులు, పూల రెక్కలు, విత్తనాలను వేడి నీటిలో బాగా ఉడక బెట్టడంతో తయారయ్యే రంగులు ఆరోగ్యానికి మంచివి. నిమ్మ, పసుపు, కుంకుమను వాడడంతో తయారయ్యే ఈ రంగులు వసంత రుతువు ప్రారంభంతో వాతావరణంలో కలిగే మార్పులను తట్టుకోగలిగే శక్తిని శరీరానికి అందిస్తాయని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.

-రసాయన రంగులతో జాగ్రత్త-నిడమానూరు వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ మాధవ్ కుమార్

హోలీకి వినియోగించే రసాయన రంగులతో చర్మవాధులు వచ్చే అవకాశం ఉంటుంది. గ్రీసు, ఆయిల్ వంటివి ఎట్టి



పరిస్థితుల్లోనూ వాడకూడదని నిడమానూరు వైద్యాధికారి డాక్టర్ మాధవ్ కుమార్ తెలిపారు . ఇలాంటి రంగులతో దురద, దద్దుర్లు ఇతరత్రా చర్మ వ్యాధులు వస్తాయి. రంగులు కళ్లల్లో పడితే నలవడం, రుద్దడం చేయకుడదు. చల్లని నీటితో శుభ్రం చేసి, అవసరమైతే నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. ప్రకృతి సిద్ధంగా లభించే రంగులు వాడడంతోనే ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

-సంతోషాల పండుగ- ఐతగోని మధు గౌడ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ

హోలీ అంటే సంతోషాలు తీసుకొచ్చే పండుగ. ప్రతి ఏడాది పండుగకు రెండు రోజుల ముందే మా దోస్తులతో కలిసి మోదుగ పూలు తీసుకొచ్చి ఎండ బెట్టి వాటిని నీటిలో నాన బెడితే వచ్చే రంగు చల్లుకుంటాం. లేదంటే మామూలుగా దొరికే సహజ సిద్ధమైన రంగులను వాడుకుంటాం. అందరం కలిసి ఒకరిపై ఒకరం రంగులు పోసుకుంటూ ఆనందంగా గడుపుతాం.

## చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

భువనగిరి,మార్చ్ 24 (ప్రజాజ్యోతి) భువనగిరి,పట్టణంలోని శ్రీ,ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు,పల్లె పల్లెకి వైద్యం' కార్యక్రమంలో భాగంగా 106వ ఉచిత వైద్య శిబిరం రుస్తాపూర్ గ్రామం,నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన





కార్యక్రమం నందు డాక్టర్ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు బిపి,షుగర్,థైరాయిడ్ వంటి,దీర్ఘకాలిక సమస్యలు గురించి,వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మరియు వైద్య విధానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తీసుకో వలసిన తగు జాగ్రత్తలను కూడా గ్రామ ప్రజలకు వివరించారు.ఈ వైద్య శిబిరం నందు బిపి,షుగర్, ఎముకల దృఢత్వం,నరాల బలహీనత మొదలగు వాటికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ చావా,అశ్లేష ఆసుపత్రి సిబ్బంది,మరియు గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం,నందు 150 మందికి పైగా,పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియ జేశారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

మునగాల మార్చ్ 24 (ప్రజా జ్యోతి):- మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన జక్కుల శేఖర్ స్థానిక మదీనా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ,రంజాన్ మాసం లో భాగంగా అన్ని మతాలు ఒక్కటే అని కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో మెలగాలని ,రంజాన్ పవిత్ర మాసంలో తన వంతుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సైదా, హుస్సేన్, బొజ్జ మియా, మరియు ముస్లిం కుల పెద్దలు పాల్గొన్నారు.



## మునగాల మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు.

మునగాల మార్చ్ 24 (ప్రజా జ్యోతి):-

చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హోలీ. సుఖం....దుఃఖం.... సంతోషం.... విచారం... అన్ని కలిసిన రంగులే ఈ హోలీ. రాగ దేశాలకు అతీతంగా అందర్నీ ఒక్కచోటకు చేర్చే పండగే ఈ హోలీ. అలాంటి హోలీని మండల ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకొని హాయిగా ఉండాలని మీ కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ తరపున హోలీ శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.

# రెండోవ రోజుకు చేరుకున్న ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతం

- **-నేడు ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి యాదవులు మొక్కలు తీర్చుకునేది**
- **- రాష్ట్ర నలుమూల నుంచి జాతరకు రానున్న భక్తులు**
- **-జాతరకు హలియ సీఐ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహణ**

నిడమనూరు, మార్చి 24(ప్రజాజ్యోతి): గజ్జెల లాగుల గలగలలు, కటారు విన్యాసాలు, భేరీ చప్పుళ్లు, భక్తుల పూనకాలు, లింగా.. ఓ లింగా నామస్మరణతో పెద్దగట్టు మార్మోగింది. తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్దదైన నిడమనూరు మండలం ఎర్రబెల్లి లోని లింగమంతుల స్వామి జాతర శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత మంద గంపల ప్రదక్షిణతో ప్రారంభమై రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో కీలక ఘట్టమైన దేవరపెట్టె (అందనపు చౌడమ్మపెట్టె) తరలింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం సిరిగిరిపల్లి నుంచి నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలోకి తరలించిన దేవరపెట్టె ను మశిముక్కు కులస్థులైన (పెద్దగొల్ల), మన్నెం వంశస్థులు ప్రత్యేక పూజలు చేపట్టారు.పెట్టెను మోసి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి గుట్టకు తరలింపును ప్రారంభించారు. అంతకుముందే తరాలుగా వస్తున్న ఆచారం ప్రకారం మశిముక్కు కులస్థులైన (పెద్దగొల్ల), మన్నెం వంశస్థులు ఇంటి నుంచి వెళ్లే బోనం బియ్యం, లింగమంతుల స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఎర్రబెల్లి గ్రామ వీధుల్లో దేవర పెట్టె ఊరేగింపు కనులపండువగా సాగింది. మహిళల కోలాటాలు,భేరీలు,గజ్జెల చప్పుళ్లు, కత్తులు, కటారుల



విన్యాసం, భక్తుల జయజయధ్వానాల నడుమ శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దేవర పెట్టె ఎర్రబెల్లి గట్టుకు చేరుకుంటుంది.

-ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదవుల అతి పెద్ద రెండోవ జాతర

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య మాట్లాడుతు శనివారం మార్చి23న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామ యాదవులు మందగంపలతో జాతర మొదలైంది . అదేవిధంగా ఆదివారం మార్చి 24వతేది రాత్రి 10గంటలకు తల్లిగంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 25వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేధ్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. మధ్యాహ్నం 2గంటలకు యలమంచమ్మ బోనాలు, 26వతేదీ మంగళవారం మూడుగంటలకు మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగుస్తుందని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు.

-ఐదుగురు అమ్మలకు ప్రత్యేకపూజలు...

ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా గంగాభవాని, చాముండేశ్వరీ దేవి, ఆగుమంచమ్మ,యలమంచమ్మ, పాపమాక కోమరమ్మలకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుపుతారు. అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు ,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

-జాతరకు పోలీసుల బందోబస్తు నిర్వహణ...

ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నట్లు హలియ సీఐ జి.జనార్ధన్ ,నిడమానూరు ఎస్ఐ గోపాల్ రావు లుతెలిపారు.హలియ సీఐ జి.జనార్ధన్ మాట్లాడుతు





ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి భక్తులు అధికసంఖ్యలో రావడంతో పాటు ట్రాఫిక్ జామ్ కాకుండా అదేవిధంగా భక్తులకు ఇబ్బందుల పడకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తులో భాగంగా 55మంది సిబ్బందిని నియమించినట్లు హలియ సీఐ జి.జనార్ధన్ పేర్కొన్నారు. వారిలో ఎస్ఐలు 08 మంది, ఏఎస్ఐ 02గురు, హెడ్ కానిస్టేబుల్ లు 04గురు, కానిస్టేబుల్ 13మందిని, హోంగార్డులు 25మందిని నియమిస్తున్నట్లు హలియ సీఐ జి.జనార్ధన్ తెలిపారు. ఆయన వెంట నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు, ఏఎస్ఐ రమేష్,జోజి, కానిస్టేబుళ్లు రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు, ఉన్నారు

## కామా దహనం.. ఘనంగా హెూలి వేడుకలు





**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 24 :** రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం రాత్రి కామా దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం హెూలీ పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాలలో అంబరాన్ని అంటే విధంగా హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం. హెూలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హెూలీ పండుగను జరుపుకుంటారు.హిరణ్య కశ్యపుని సోదరి హెూలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హెూలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. అనంతరం మండల కేంద్రంలో కుస్తీ పోటీలను మల్ల యోధులకు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న మండల యోధులకు గెలుపొందిన వారికి నగదు బహుమతులను తాజా మాజీ సర్పంచ్ రమేష్ కుమార్ అందజేశారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు, యువతి,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పతంజలి యజ్ఞ సహిత యోగ కేంద్రం ఆధ్వర్యంలో మట్టిస్నానం



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని పతంజలి యజ్ఞ సహిత యోగ కేంద్రం ఆధ్వర్యంలో బోధన్ మండలం, వివిధ యోగ కేంద్రాలనుండి 74 మంది యోగసాధకులు మడ్ బాత్ లో పాల్గొనడం జరిగింది. ఈ మడ్ బాత్ ను 24-3-2024 ఆదివారం రోజు ఉదయం 7 గంటల నుంచి 10.30 నిమిషాల వరకు రుద్రూర్ చెరువు కట్ట దగ్గర ఉన్న పల్లె ప్రకృతి వనం నందు ( మడ్ బాత్ ) మట్టి స్నానం ను నిర్వహించడం జరిగింది. ఈ మట్టి స్నాన ముఖ్య ఉద్దేశము పంచ మహా భూతాలలో ఒకటైన భూమి లేదా పృథ్వి చాలా అమూల్యమైనది, ఈ భూమిపై ఉన్న పుట్టమన్ను ,చెరువు మన్నును వివిధ రకాల ఆయుర్వేద ఔషధ వేప , తిప్పతీగ, కలబంద, గో మూత్రం ,ఆవుపేడ, తేనె వివిధ రసాలను మడబాతులో కలిపి శరీరానికి పూసి ఒక గంట సేపు సూర్యుని ముందు నిలబడి యోగ మరియు ప్రాణాయామం చేయడం వల్ల వివిధ రకాల చర్మరోగాలు నివారణ, బిపి షుగర్ , కొలెస్ట్రాల్ హృదయ సంబంధిత రోగాలను దూరం చేయడం పాటు వివిధ రోగాలకు కారణమైన వైరస్ల నివారణ కొరకు 24 రకాల ఔషధమూలికలతో మట్టి స్నానం చేయించడం జరిగింది దీని ద్వారా రోగ నిరోధక శక్తిని పెరుగుతుందని రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్ మహాజన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ గ్రామ మాజీ ప్రధమ పౌరులు ఇందూర్ చంద్రశేఖర్ , కె.వి మోహన్,పురుషోత్తం, మంచాల శ్రీనివాస్,లక్ష్మీ నరసయ్య,ఆర్కే శీను హనుమాన్లు , నవీన్ గౌడ్ ,పుట్టి ప్రకాష్, సాయిలు ,పుట్టి శ్రీను , బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన హెూలీ లేంగి పండుగ



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 24** మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గిరిజన నాయకులు సేవలల్ చౌరస్తా దగ్గర హెూలీ లెంగీ రంగుల పండుగను గిరిజన సంస్కృతిలో ఘనంగా ఆటపాటలతో జరుపుకోవడం జరిగింది. ఈ పండుగను హిందువులు వసంత కాలంలో ప్రతి ఒక్కరూ జరుపుకుంటారు. ఈ హెూలీ పండుగను బ్రిష్ ప్రాంతంలో భగవంతుడైన శ్రీకృష్ణునికి సంబంధిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందుగావ్ మరియు బర్సానాలతో ఘనంగా జరుపుకుంటారు. ఈ లెంగి పండుగలో బంజారాల అధ్యక్షుడు బధ్యానాయక్, ఎంపీపీ బలరాం, జడ్పిటిసి శంకర్ నాయక్, భాగ్య నాయక్, ప్రేమ్ సింగ్ మరియు నర్సింగ్లు వివిధ గ్రామాల గిరిజన నాయకులు పాల్గొన్నారు.



## చెరువులో మునిగి ఓ వ్యక్తి మృతి



**నాగిరెడ్డిపేట మార్చి 24(ప్రజా జ్యోతి)** మండలంలోని నాగిరెడ్డి పేట్ జగ్గని చెరువులో ఆదివారం నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన జూకంటి రాజు (34)సంవత్సరాలు. కూలి పని నిమిత్తం శనివారం ఉదయం 10 గంటలకు గ్రామ శివారులో గేదెలను మేపుకొరావడానికి వెళ్ళాడు జగ్గ చెరువులో గేదెలు దాహం తీర్చుకోవడానికి నీటిలో దిగాయి ఎంతసేపుయినా గేదెలు ఒడ్డుకు రాకపోవడంతో వాటిని ఒడ్డుకు చేర్చడానికి నీటిలో దిగిన రాజు లోతు తెలియక ఈత రాక ప్రమాదవాశత్తు నీట మునిగి మృతి చెందాడు. శనివారం రాత్రి ఎంత వెతికినా దొరకపోవడంతో ఆదివారం జగ్గని చెరువులో మృతదేహంగా తేలాడు.మృతిడి తల్లి దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి, అంబం (ఆర్ ) రాయకుర్, సిద్ధాపూర్ గ్రామాల్లో ఆదివారం హెూలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ప్రజలు హెూలీ పండుగను జరుపుకున్నారు. గ్రామ ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు.ఇలా రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నమ్ముతారు. దీన్ని ప్రేమ, అభిరుచి, భావోద్వేగాలు, బంధుత్వాలకు ప్రతీకగా భావిస్తారు. నిన్న రాత్రి పలుచోట్ల హెూలీ సందర్భంగా కామ దహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడి పాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం కామా దహనంతో పాటు కుస్తీ పోటీలు నిర్వహించారు. పూర్వీకుల ఆయన ఆనవాయితీ ప్రకారం సారగామ ఉన్న గ్రామాల్లో ఆదివారం హెూలీ పండగను జరుపుకోగా మిగతా గ్రామాల్లో సోమవారం హెూలీ పండగను జరుపుకోనున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు.

## కాంగ్రెస్‌లో పదువుల పందేరం

- ఖరారు కానీ ఎంపి అభ్యర్థి - సామాజిక సమీకరణలతో ప్రయత్నాలు
- నామినేటేడ్ పదవుల కోసం పడిగాల్పులు - పదవుల కోసం అలిగిన నేతలు
- బాల్కొండకే నాలుగు పదవులపై మీమాంస



**(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)** నిజామాబాద్ కాంగ్రెస్‌లో కయ్యం ముదురుతోంది. ఇకవైపు నిజామాబాద్ ఎంపి టికెట్ ఎవరికి అనే ఉత్కంఠ కొనసాగుతుంటే రోజుకోక పేరు వినిపిస్తుంది. మరోవైపు నామినేటేడ్ పదవుల పందేరంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. ఇలా ఎవరికి వారే వారి ప్రయత్నాల్లో బిజీబిజీ ఉంటునే దేశ, రాష్ట్ర రాజధానిలో పావులు కదుతుపున్నారు. ఏలాగు పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో నామినేటేడ్ పదవుల కోసం ప్రయత్నాలు చేసే వారు ఎన్నికలు అయ్యేంత వరకు వెనకడుగు వేస్తున్నారు. ఇక ఎంపి టికెట్ కోసం ప్రయత్నాలు చేసే వారు మాత్రం ఎవరికి వారే యమునా తీరు అన్నట్లుగా ఉన్నారు. ఇప్పటికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికి మరోవైపు ముత్యాల సునీల్‌రెడ్డి, ఆకుల లలిత, విజయశాంతి, దిల్ రాజు, ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ రమణ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో ఛైర్మన్ పోస్టు ఇచ్చినప్పటికి బిసి కోటాలో ఈరవత్రి అనిల్ సైతం ప్రయత్నంలో ఉన్నారు. ఇప్పుడు ఈ పంచాయతీ నిజామాబాద్ కాంగ్రెస్‌లో లుకలుకలకు దారి తీసేలా కనిపిస్తుంది. మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీఠ వేస్తున్నరనే ప్రచారం కూడా ఊపందుకుంది.

**ప్రయత్నాల్లో నేతలు..**

కాంగ్రెస్ పార్టీలో ఎవరికి ప్రయత్నాలు వారికి ఉంటాయి. కానీ నిజామబాద్ పార్లమెంట్ టికెట్ ఎవరికి అనేది కాంగ్రెస్‌లో కొత్త కయ్యానికి దారి తీసేలా ఉంది. ఇప్పటికే బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అలాగే బిఆర్ఎస్ సైతం సీనియర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రకటించారు. వీరిద్దరు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ఇంత వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఇంతకు ఎవరిని ప్రకటిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇందులో నిజామాబాద్ జిల్లాలో అయిదు నియోజక వర్గాలు ఉండగా జగిత్యాల జిల్లాలో రెండు నియోజక వర్గాలు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తంలో మూన్నురు కాపు, పద్మశాలీల ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. ఏలాగు రెండు పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టికెట్లు ఇచ్చాయని, కాంగ్రెస్ పార్టీ పద్మశాలిలకు ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉంది. దీంతో ఇటు మాజీ విప్ ఈరవత్రి అనిల్, అటు మాజీ ఎమ్మెల్సీ రమణ పేర్లు ప్రముఖంగా ఉండగా ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర ఛైర్మన్ పదవి ఇచ్చి తప్పించారు. దీంతో పద్మశాలిల నుంచి రమణకు ల్కెన్ క్లీయర్ అయింది. ఇదిలా ఉంటే మున్నూరుకాపుల నుంచి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రధానంగా ఆకుల లలిత, ధర్మపురి సంజయ్ ప్రయత్నంలో ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరు ముందు వరసలో ఉంది. ఈయనతో పాటు బాల్కొండలో పోటీ చేసి ఒడిపోయిన ముత్యాల సునీల్‌రెడ్డి సైతం ఎంపి టికెట్ కావాలనే పట్టు పట్టారు. ఇలా రెడ్డి, మున్నూరుకాపు, పద్మశాలీ నేతల మధ్య టికెట్ పోరు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతుంది. ఎవరు ఏటువైపు నుంచి పావులు కదుపుతున్నారో అంతు చిక్కని పరిస్థితిలా మారింది. అయితే ఇప్పట్లో నిజామబాద్ టికెట్ ఎవరికి అనేది అధిష్టానం తెల్చేలా కనిపించడం లేదు.

**నామినేటేడ్ పంచాయతీ..**

జిల్లాలో నామినేటేడ్ పదవుల పంచాయతీ ముదురుతోంది. ఇప్పటికే అయిదుగురికి పదవులు వరించాయి. వీరిలో ముందుగా తాహెర్‌బిన్ హందాన్‌కు రాష్ట్ర ఉర్దు అకాడమీ ఛైర్మన్, డిసిసి అధ్యక్షుడిగా ఉన్న మానాల మోహన్‌రెడ్డికి కో ఆపరేటివ్ యూనియన్ ఛైర్మన్, మైన్స్ అండ్ మినరల్ బోర్డు ఛైర్మన్‌గా ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డికి సీడ్స్ అండ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ పదవులను కట్టబెట్టారు. ఇలా బాల్కొండ నియోజక వర్గానికి చెందిన అన్వేష్‌రెడ్డి, మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్‌కు రాష్ట్ర స్థాయి ఛైర్మన్ పదవులు ఇవ్వడంపై అటు ముత్యాల్ సునీల్‌కుమార్, ఇటు జిల్లాకు చెందిన పలువురు నేతలు అసంతృప్తిలో ఉన్నారు. ఇతర నియోజక వర్గాలకు కనీసం ప్రాతినిధ్యం ఇవ్వడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**వీరి మౌనం వెనక...**

నామినేటేడ్ పదవుల పందేరంలో కాంగ్రెస్ నేతలు అలకపానుపు ఎక్కారు. ఎవరికి వారే పదవుల కోసం ప్రయత్నాలు చేస్తుడం, వెంటనే ఎన్నికల కోడ్ రావడంతో మౌనంగా ఉన్నారు. అయితే ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్‌లో మహేష్‌కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడుగు గంగాధర్ మిగిలారు. నిజామాబాద్ రూరల్ నుంచి నగేష్‌రెడ్డి, అరికెల నర్సారెడ్డి, బోధన్ నుంచి బోధన్ నుంచి కెప్టెన్ కరుణకర్ రెడ్డి, ఆర్మూర్ నుంచి ఎబి చిన్నా అలియాస్ శ్రీనివాస్‌లు కీలకంగా ఉన్నారు. అయితే వీరిని సైతం అయా స్థాయిలో ఏదోక నామినేటేడ్ పోస్టులను ఇస్తారనే ప్రచారం ఉన్నప్పటికి సదరు నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఈ తరుణంలో నిజామబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు ఏంత పని చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

## కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ ఏర్పాటు

**నాగిరెడ్డిపేట్ మార్చి 24 (ప్రజా జ్యోతి)** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగిరెడ్డిపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శ్రీధర్ గౌడ్ , కో -ఆర్డినేటర్ గా విఠల్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా సుధాకర్ , లక్ష్మణ్ ఠాగూర్ ,జనరల్ సెక్రటరీ గా ప్రభుగౌడ్ కార్యదర్శిగా వెంకట్ రెడ్డి , బిసి సెల్ అధ్యక్షుడిగా కుమార్ ,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జీవరత్నం , ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా వజ్ర నాయక్ ,మైనార్టీ ప్రెసిడెంట్ గా ఇమాం కోశాధికారిగా లక్ష్మణ్ గౌడ్ ,యూత్ ప్రెసిడెంట్ గా సాయిరాం గౌడ్ ,డిసిప్లినరీ కమిటీ గా రామచంద్ర రెడ్డి ,బోయిని విఠల్ సోషల్ మీడియా ఇంచార్జులుగా ప్రశాంత్, ఆరిఫ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ



**రుద్రూర్, మార్చ్ 24 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ మందిర్ సమీపంలో గల కటికె జలోజి ఇంట్లో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తాళం పగుల గొట్టి సుమారు రూ.50 వేల ఇత్తడి సామానును దుండగులు దోచుకెళ్లారని ఇంటి యజమాని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## దుపల్లిలో కుస్తి పోటీలు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 24:** సాంప్రదాయ ఆచారాల మేరకు ప్రతి సంవత్సరం హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్ తెలిపారు. ఆదివారం మండలంలోని దూపల్లి గ్రామంలో హెూలీ సందర్భంగా మల్లయోధులకు కుస్తీ పోటీలను నిర్వహించారు. కుస్తీ పోటీలో 50 రూపాయల నుండి మొదలుకొని 2000 చివరికి కుస్తీ వరకు పోటీలను నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు, యువకులు మల్ల యోధులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ప్రశాంత్ అనే వ్యక్తి ఆత్మహత్య



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) మార్చి 24** మండల కేంద్రంలోని ఇంద్రానగర్ కు చెందిన కాళీ ప్రశాంత్ గత కొన్ని రోజులుగా మధ్యానానికి బానిసై వివిధ రకాల క్రిమినల్ కేసులలో ఉండి సంసార విషయాలు పట్టించుకోకుండా కుటుంబానికి దూరంగా ఉంటూ వ్యక్తిగతంగా తీవ్ర మనస్థాపానికి లోనై ఎల్లమ్మ గుడి దగ్గర వేకువజామున చింత చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడని సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. మృతునికి భార్య హరిజన సవిత ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని తెలిపారు.

## మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలి

- కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు





**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 24** మున్నూరు కాపుల ఐక్యతగా ఉండాలని మున్నూరు కాపు జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హెూదా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు కలిసికట్టుగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు హెూదా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు కలిసికట్టుగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మున్నూరు కాపులు వివిధ హెూదాలలో ఉన్నప్పటికీ ఇంకా చాలామంది రాజకీయంగా ఆర్థికంగా ఇతర రంగాలలో వెనుకబడి ఉన్నారని వారు అన్ని రంగాలలో ముందుకు సాగేలా ప్రతి ఒక్క మున్నూరు కాపు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మున్నూరు కాపు జర్నలిస్టు నూతన క్యాలెండర్ను కొత్త లక్ష్మణ్ చేతుల మీదుగా జర్నలిస్ట్ సంఘ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ ముఖ్య సలహాదారు యోగేశ్వర్ పటేల్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గాండ్ల సుభాష్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లస్క సత్యనారాయణ పటేల్, ఆర్మీశెట్టి కృష్ణ పటేల్, ఆకుల చంద్రశేఖర్ పటేల్, రాష్ట్ర ఆర్గనైజర్ ముదం శివ శంకర్ పటేల్, జిల్లా అధ్యక్షులు ముదాం శంకర్ పటేల్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సడక్ సునీల్ పటేల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం సాయిలు పటేల్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పుట్టి మురళి పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల రవి పటేల్, జిల్లా కోశాధికారి నారాయణ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు బోగడమీది సాయిలు పటేల్, జర్నలిస్ట్ సంఘ సభ్యులు మండే మోహన్ పటేల్ పంచె రెడ్డి శ్రీకాంత్ పటేల్, బంటి ప్రశాంత్ పటేల్ , పుల్లేని విట్టల్ పటేల్, అమ్ముల భాస్కర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు తథ్యం



**కొమురవెల్లి మార్చి 24, (ప్రజాజ్యోతి):** భువనగిరి పార్లమెంటు స్థానం లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బిసి వర్గానికి చెందిన క్యామ మల్లేష్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నా యకులు ఏర్పుల మహేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పదేళ్లలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అభివృ ద్ధి, సంక్షేమ పథకాలే క్యామ మల్లేష్ గెలుపుకు దోహదపడుతా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు బంధు ద్వారా 15 వేలు,పండిన పంటకు అదనంగా 500 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం,కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుండి క్యామ మల్లేష్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

## ఘనంగా మట్టల పండుగ




**చిన్నకోడూర్,మార్చి 24 (ప్రజా జ్యోతి):** రామునిపట్ల గ్రామంలో సి ఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా మట్టల పండుగ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి దినేష్ పాస్టర్ మాట్లాడుతూ అలనాటి ఏసుక్రీస్తు లోకములో చూపిన ప్రేమ మట్టల పండగ ఆదివారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఏసు ప్రభువు మెరుషలేము దేవాలయానికి విజయోత్సవముతోవె ళ్లిన ప్రధానంగా ప్రజలు తెలియజేస్తూ ప్రజలందరికీ క్షేమము కోసం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించినమన్నారు. కార్యక్రమంలో సి.ఎస్.ఐ.చర్చి సంఘం సభ్యులు కే.యేసురత్నం,రవి, రూబేన్, బుచ్చయ్య, పోచయ్య, కర్ణాకర్,యాదయ్య,జయప్రకాష్,పెద్దయోహన్, మధు, సూర్య ప్రకాష్, యాదయ్య, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**మర్కూక్, మార్చి 24(ప్రజాజ్యోతి):**మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వడ్ల ఆంజనేయులు మృతి చెందిన విషయాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు పిలుపుమేరకు జెడ్పిటిసి ఎంబరిమంగమ్మ రామచంద్రం 5000 బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి 5000 స్థానిక ఎంపిటిసి గోలి నరేందర్ 3000 గ్రామ స్థానికుడు బొగ్గుల కరుణాకర్ 2000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** దుద్దెడ ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గురజాడ బాలాజీ ఆధ్వర్యంలో ఆదివారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఆరే క్షత్రియ సంక్షేమ సంఘ నూతన అధ్యక్షులుగా కందుగుల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బూర్గుల రాజేష్, బూరుగుల రాజు, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ హరికిషన్, సహాయ కార్యదర్శిగా కుసుంబ సతీష్ , కోశాధికారిగా బూర్గుల కనకారావు కార్యవర్గ సభ్యులు కందుల రాజేశ్వరరావు, బూరుగుల బాలయ్య, బూర్గుల వెంకటరమణ, ఇరువాల కాంతారావు, గాజులపాటి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పర్యవేక్షకులుగా గురజాడ బాలాజీ వ్యవహరించి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలపడం జరిగింది.

## గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

**✻ఈనెల 28 న స్పాట్ అడ్మిషన్లు**

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** గ్రూప్ 1,2,3,4, ఎస్ ఎస్. ఎస్.సి ,ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్ ఎస్సై కానిస్టేబుల్ తదితర రాష్ట్ర స్థాయి కేంద్ర స్థాయి ఉద్యోగాల కొరకు టి ఎస్ ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కవిత ఆదివారం తెలిపారు ఇందుకోసం ఈనెల 28న స్థానిక టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9553167760 లో సంప్రదించాలని తెలిపారు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవ తరగతి, డిగ్రీ,ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో స్పాట్ అడ్మిషన్లకు రావాలని తెలిపారు.

## సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులపై
# రైతులకు అవగాహన

- ✻ దేశ్ పాండే ఫౌండేషన్ ఐఎన్టిఎల్ 16 పియు ఆధ్వర్యంలో
- ✻ రైతులకు కమ్యూనిటీ ఈవెంట్ సమావేశం
- ✻ ఐఎన్ టిఎల్ 16 పి యు ఫీల్డ్ ఫెసిలేటర్ సంఘు శ్రీధర్



**హుస్నాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి):** దేశ్ పాండే ఫౌండేషన్ ఐఎన్టిఎల్ 16 పియు ఆధ్వర్యంలో ఆదివారం అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో కమ్యూనిటీ ఈవెంట్ మీటింగు గ్రామంలో ఐఎన్టిఎల్ 16 ఫీల్డ్ ఫెసిలేటర్ సంఘు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీఐ రైతులు కో ఫార్మర్ రైతులను ఉద్దేశించి సంఘు శ్రీధర్ మాట్లాడుతూ దేశ్పాండే ఫౌండేషన్ గురించి బీసీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేసే కార్యక్రమాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ భూసార పరీక్షలు, లోతు దుక్కులు, క్రాపు ప్రొటెక్షన్, నేల సంరక్షణ, నీటి సంరక్షణ, సహజీవాల సంరక్షణ, క్వాలిటీ పత్తి, డీసెంట్ వర్క్ బాల కార్మికుల నిర్మూలన సమాన పనికి సమాన వేతనం భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. నేలలో జీవన ఎరువులు, సహజ ఎరువులు వాడుకోవాలి దానితోపాటుగా జీవ శిలీంద్ర నాశిని ట్రైకోడెర్మా విరిడి, పిఎస్బి కెఎస్బి కషాయాలు వాయిలాకు కషాయం వేపాకు కషాయం అగ్నిస్త్రం సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల గురించి తెలిపారు. పత్తిలో అంతర్ పంటల గురించి ఎర పంటల గురించి పత్తి నాణ్యతలో భాగంగా బట్ట సంచుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. జీవన ఎరువులు రైతులు వాడాలని చెప్పడం జరిగింది రసాయన ఎరువులను తగ్గించాలని అన్నారు. అధిక గాడత పురుగు మందుల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాన్ని ఆ ర్జించే విధంగా సలహాలు సూచనలు చేశారు. పిచికారి చేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని విచ్చలవిడిగా పురుగు మందులు కొట్టరాదని రెండు మూడు పురుగు మందులు కలిపి అసలే కొట్టకూడదు అన్నారు. మన తో బతుకే సహజీవాసాలను కాపాడుకోవాలని ఎందుకనగా ఉదాహరణ పురుగుపై కప్పపై మరియు ఎలుకపై పాము పై మింగిస ఇలా ఆధారపడి ఉంటాయి వీటిని మనము నియంత్రణ చేస్తే మానవ మనుగడకే ప్రమాదం పొంచి ఉంది కావున వ్యవసాయంలో అన్ని ప్రాణులను బతికిస్తూ మానవ మనగడను ముందుకు తీసుకుపోవాలని రైతులందరినీ కోరారు. అనంతరం ఉత్తమ మహిళా రైతు బైరి మమత, ప్రవీణ్ కుమార్, ఉత్తమ రైతు బైరి మైసయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టిఎల్ 16 పి యు ఫీల్డ్ ఫెసిలేటర్ సంఘు శ్రీధర్, తిరుపతి, గ్రామ రైతులు, మహిళా రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్య రంగ సమస్యలపైన అనునిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం




**చేర్యాల ప్రజాజ్యోతి :** విద్య రంగ సమస్యల పైన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని చేర్యాల డివిజన్ మహాసభలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి రవికుమార్ మాట్లాడారు.3వ డివిజన్ మహాసభలు చేర్యాల పట్టణంలో ఆముదాల రంజిత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చిన మహాసభలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చొ ప్పరి రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వి ద్యా రంగానికి తీరని లోటు చేస్తున్నాయని వారు విద్యారంగా బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధుల కేటాయించాలని కానీ ఇవేమి పట్టకుండా ప్రభుత్వాలు విద్యా రంగానికి సరిపోయే నిధులు కేటాయించట్లేదని వారు తెలిపారు.ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ హాస్టల్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఖాళీ గా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల కోసం పోరాటాలు నిర్వహిస్తామని చేర్యాల డివిజన్ లో పీజీ కాలేజ్ ఏర్పాటు కోసం పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు అనంతరం నూతన డివిజన్ కమిటీ 13 మందితో ఎన్నుకున్నారు అత్తిలి హారిక తాడూరి భరత్ తాడూరి విక్రమ్ పుర్మ రాకేష్ రెడ్డి నాగపూర్ కిరణ్ మహేష్ శివ సంజీవ్ హర్షవర్ధన్ ఎన్నిక అయ్యారు.

## ప్రతాప్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి



**మర్కూక్, మార్చి 24(ప్రజాజ్యోతి):** ప్రజా ప్రతినిధిగా వార్డు సభ్యునిగా కూడా గెలువ లేని నువ్వు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని గజ్వేల్‌లో నల్లాలకుంట పద్మశాలి భూమి కబ్జా చేసిన నాయకులు ఇప్పుడు నీ దగ్గరే ఉన్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని హెచ్చరిస్తున్నామన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాములపర్తిలో మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అందులో చేరి నీవు భూకబ్జాలు చేసి నర్సారెడ్డి భూ కబ్జాలు చేసిండు అని మాట్లాడడం సిగ్గు అనిపించడం లేదా అని ప్రశ్నించారు. నిన్ను చూస్తే నర్సారెడ్డికి కాదు భయం నర్సారెడ్డిని చూస్తేనే నీకు భయం 2009 అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను ఓడించింది నర్సారెడ్డి కాదా అని మా నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే గతంలో కోపరేటివ్ ఎన్నికల్లో పట్టిన గతే ఇప్పుడు పునరావృతం అవుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చెరి ఆస్తులు సంపాదించుకుంటున్నావని కానీ మా నాయకుడు గత 40 సంవత్సరాలలో ప్రజాసేవలో ఉంటూ తన సొంత ఆస్తులు అమ్ముకుంటూ ప్రజాసేవ చేస్తున్నాడని లాంటి నాయకుని పై లేనిపోని నిందారోపణలు చేస్తే నాలుక కోస్తాం అన్నారు. నిన్ను మళ్ళీ కాంగ్రెస్ పార్టీలకు రాణిచ్చే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, పాతూరు తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు, మండల ఉపాధ్యక్షులు నర్సింలు, యాదగిరి, పాములపర్తి తాజా మాజీ ఉపసర్పంచి పద్మా నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాతూరు నర్సింలు, దామరకుంట పత్తి నర్సింలు, నాయకులు వనం ఆంజనేయులు, క్రాంతి,శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** దుద్దెడ అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో సంఘం అధ్యక్షులుగా బాకి రాజు, ప్రధాన కార్యదర్శిగా రోశిలి కిషన్, ఉపాధ్యక్షులుగా చినిగారి రామకృష్ణ, కొమ్ము నర్సింలు, కోశాధికారిగా కొడాయపల్లి ఎల్లం, సహాయ కార్యదర్శిలుగా రోసిలి నాగరాజు, పల్లె అరుణ్, క్రీడల కార్యదర్శిగా పల్లె సంపత్, ప్రచార కార్యదర్శిగా బాకి రాజశేఖర్, రోశిలి కరుణాకర్, సాంస్కృతిక కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వహణ అధికారిగా పిల్లి శివరాజ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తామని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారులు రోశిలి బిక్షపతి, బాకి ప్రభాకర్, పిల్లి యాదయ్య, సీనియర్ సభ్యులు కొమ్ము మల్లికార్జున్, పల్లె యాదగిరి, కొమ్ము స్వామి, బాకి రవి, పిల్లి అశ్వద్ధామ, కొమ్ము లక్ష్మణ్, రాంపురం రాజు, చిట్యాల నరసింహులు, కొమ్ము నరేష్, పల్లె భూపతి రాజు, పల్లె రాజశేఖర్, బండమీది మహేష్, బాకి కరుణాకర్, పల్లె రవి, కోడూరి రాజు, కాటపాక సంపత్, బాకి బాలకిషన్, కొమ్ము రాజు,చిన్ననర్సు కరుణాకర్,పల్లె మనోజ్,పిల్లి రాజు, బాకి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అండదండలు ఉన్నాయంటూ యదేచ్ఛగా మైనింగ్ దందాలు

- ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైనా అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తుంది
- ఓ పక్క ప్రభుత్వం మైనింగ్ కు అడ్డుకట్ట వేస్తుంటే
- మండలంలో కొందరు నాయకుల ఇష్టారాజ్యంగా మాదే ప్రభుత్వం అంటున్నారు
- ప్రభుత్వం అండ దండాలు ఉన్నాయంటూ మైనింగ్ ఇల్లీగల్ తందాలు

**మనోహరాబాద్, మార్చ్ 24 ( ప్రజా జ్యోతి )** మండలంలోని అక్రమంగా మైనింగ్ దందాలు కొనసాగుతున్నాయి. టీ కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్ పర్మిషన్లకు అడ్డుకట్ట వేస్తుంటే మెదక్ జిల్లా మనోహరాబాద్, మండలంలో ఎదేచ్ఛగా కొందరు నాయకులు మాదే ప్రభుత్వం మా ఇష్టారాజ్యం అన్నట్లుగా కొందరి భూస్వాములతో పారిశ్రామిక వేతలతో కుమ్మక్కై ఇల్లీగల్ దందాలు కొనసాగిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో మాజీ సీఎం కెసిఆర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం హవా నడుస్తుందని పలువురు అంటున్నారు. చెరువుకుంటను మొదలుకుంటే అక్రమ మట్టి ఓవర్ బ్లాస్టింగ్ లో చెలరేగిపోతున్నారు. ఇదేమి చోద్యం అని పలువురు అక్రమార్కుల ను ప్రశ్నిస్తే ఎవరికైనా చెప్పుకో మాకు లోకల్ గా మా నాయకులు ఉన్నారని పలువురుని ఎదిరిస్తున్నారని ప్రాథమిక సమాచారం. మండలంలో మైనింగ్ దందా నడవాలంటే టీ కాంగ్రెస్ నాయకులను కలవాల్సిందే అని తెలుస్తుంది. అధికారులు తన వాటా తో కలుపుకొని చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదలాం చేస్తూ కొందరు నాయకులు కమిషన్లు దండుకుంటున్నారు. మెదక్ జిల్లాలో రెండో స్థానమైన పారిశ్రామిక వాడ కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం,కొండాపూర్, రంగాయపల్లి, అనే పలువురు అంటున్నారు. రోజురోజుకు గజ్వేల్ నియోజకవర్గమైన మనోహరాబాద్ పారిశ్రామికవాడలో కాంగ్రెస్ నాయకుల ఇష్టారాజ్యంగా అనిపిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని బదలాం చేయొద్దని నిరుపేద ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

**✻ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట మార్చి 24 (ప్రజాజ్యోతి) :** జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నాపెద్ద తేడా లేకుండా అందరు కలిసి జరుపుకునే పండుగ హోలీ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు పండుగలను సుఖ సంతోషాలతో జరుపుకుంటున్నారని తెలిపారు.చిన్నపిల్లలకు హోలీ రంగులు కళ్ళల్లో పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలి అన్నారు.కావున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఈ పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రసాయనాలుతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సాధారణమైన రంగులు, నీటితోనే హోలీ పండుగను నిర్వహించుకోవాలి సూచించారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు

**✻ 925 గ్రాముల గంజాయి స్వాధీనం**

**జగదేవపూర్, మార్చి 24(ప్రజాజ్యోతి):** ఉదయం 12 గంటల 30 నిమిషాల కు గ్రామ పరిధిలోని ఏఎంఆర్ కాల్వ వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారం తెలుసుకున్న జగదేవ్పూర్ ఎస్సై తన సిబ్బందితో కలిసి కాల్వ వద్దకు వెళ్లి అనుమాన స్పదంగా బైక్ పై తిరుగుతున్న జురు ఆకాష్ 19. ధర్మారం బ్రెంకల శశిధర్ 23. పీర్లపల్లి దోమ మైపాల్ 23. జగదేవపూర్ రాయవరం నవీన్ 24. జగదేవపూర్ ఆ నలుగురు యువకులను ప్రశ్నించగా తడబడుతూ మాట్లాడడంతో వారిని గట్టిగా ప్రశ్నించగా తమ వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను చూపించడం జరిగిందని జగదేపుర్ ఎస్సై చంద్రమోహన్ తెలిపారు వారిని విచారించగా మునిగడప గ్రామంలోని దేవుని నవీన్ కుమార్ నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు వారు తెలిపారని ఎస్ఐ తెలిపారు మునిగడప గ్రామంలోని నవీన్ కుమార్ ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతని నుండి 325 గ్రాముల గంజాయితోపాటు రెండు వేల రూపాయలను స్వాధీనపరచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఇరువురి పైన కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

**నిఘా మరింత పెంచుతాం ఎస్సై చంద్రమోహన్**

జగదేవ్పూర్ మండలంలో వివిధ గ్రామాలలో గంజాయికి బానిసలైన వ్యక్తులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చంద్రమోహన్ తెలిపారు గంజాయి అమ్మిన కొనుగోలు చేసిన గంజాయి తాగుతున్న వారిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని తెలిపారు.

## ధాబాలో 58 లీటర్ అక్రమ మధ్యాన్ని పట్టివేత

- ✻ ఎస్సై మహిపాల్ రెడ్డి
- ✻ పోచపూర్ మధు ఫ్యామిలీ దాబాలో అక్రమ మధ్యాన్ని పట్టిన టాస్క్ ఫోర్స్ సిసిఎస్ సిబ్బంది



**సిర్గాపూర్ మార్చ్ 24(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచాపూర్ లోని మధు ఫ్యామిలీ ధాబాలో ఆదివారం పక్క సమాచారంతో సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్, సిసిఎస్ సిబ్బంది ధాబాలో తనిఖీ చేయగా అట్టి దాబాలో అక్రమంగా నిల్వ ఉంచిన 58 లీటర్ల మధ్యాన్ని కనుగొనగా అట్టి మధ్యాన్ని ధాబా యజమాని అయినా బిచ్కుంద రాములు సిర్గాపూర్ లోని గణేష్ వైన్స్ నందు ఎమ్మార్పీ ధరలకు కొని అట్టి మధ్యాన్ని ధాబాలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు పక్క సమాచారంతో అధికారులు తనిఖీ చేసి సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై మహిపాల్ రెడ్డిని తెలియజేయగా ఎస్సై సిబ్బందితో వెళ్లి అట్టి ధాబా యజమాని అయినా రాములును,మద్యం మొత్తాన్ని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేస్తున్నామని ఎస్సై మహిపాల్ రెడ్డి అన్నారు.

## ఎన్నికల సందర్భంగాకా వత్తు నిర్వహించిన పోలీసులు



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రమైన బద్దారం గ్రామంలో ఎన్నికల దృశ్య పోలీసులు కా వత్తు నిర్వహించారు. ఆదివారం ఫ్లాగ్ మార్చ్ సిఐ రేణుక రెడ్డి, ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట్ ఎస్సై శంకర్ అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తో కలిసి మండల కేంద్రంలో బద్దారం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ఎన్నికలు ఉన్నందున ప్రజలు ఎవరు. భయపడకుండా ప్రలోబల గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ రేణుక రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అక్రమంగా డబ్బుల తరలింపు -సీజ్ చేసిన కరణ్ కోట్ పోలీసులు

**-రూ 50 వేలకు మించి తరలిస్తే లెక్క పక్క ఉండాలి**
**-కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి**

తాండూర్ మార్చ్ 24 ప్రజా జ్యోతి :- ప్రస్తుతం జరుగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశ వ్యాప్తంగా రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టులను ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ 50 వేలకు మించి నగదును తరలిస్తే లెక్క పక్కా ఉండాలంటూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలను పోలీసులు పక్క అమలు చేస్తున్నారు. తాండూరు




మండలం కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం ఆదివారం రోజు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తాండూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ అనాజ్ తండ్రి హర్షద్ అనే వ్యక్తి తన స్కూటీ ( ద్విచక్ర వాహనం)పై తాండూర్ నుండి గౌతాపూర్ పైపు వస్తుండగా అన్ని వాహనాల మాదిరిగానే తనిఖీ చేయగా అందులో రూ 2లక్షల 93 వేల ,830 రూపాయల నగదు ఉన్నట్లు గుర్తించామని ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. అట్టి డబ్బులకు సంబంధించిన రసీదులు కానీ ఇతరత్రా పత్రాలు ఉన్నాయా అనే కోణంలో పరిశీలించగా డబ్బులకు సంబంధించిన ఎలాంటి రసీదులు పత్రాలు లేకపోవడంతో డబ్బులను సీజ్ చేసి ఎన్నికల నిబంధనల ప్రకారం కలెక్టర్ కార్యాలయంలోని ట్రెజరరీకి పంపించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండి నగదు డబ్బులను తరలించేవారు అట్టి డబ్బులకు సంబంధించిన రసీదులు కానీ పత్రాలు కానీ ఉండాలనే ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు కూడ గుర్తించుకోవాలన్నారు.

## వడ్డీ వ్యాపారుల ఆగడాలను నియంత్రించాలి

తాండూర్ మార్చ్ 24 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణంలోని కొందరు అక్రమ డబ్బులతో ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఫైనాన్స్ ,చిట్ ఫండ్స్,వడ్డీ వ్యాపారులు రోజురోజుకు పెరుగుతున్నారని వాటి వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు సిపిఐ ,సిపిఎం ,సిపిఐ (యంఎల్ ) న్యూ డెమోక్రసీ



వామపక్ష పార్టీల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్,సిపిఎం జిల్లా నాయకులు కే. శ్రీనివాస్, సిపిఐ (యంఎల్ ) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పి.శ్రీనివాస్ లు మాట్లాడుతూ తాండూరు పట్టణంలో రోజురోజుకు వడ్డీ వ్యాపారస్తులు, అక్రమంగ ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఫైనాన్స్ సంస్థలు, చిట్ ఫండ్స్, పేరుతో అతికి వడ్డీని వాసులు చేస్తున్నారని గుర్తు చేశారు. తక్షణ సహాయంగా ఉంటుందని ఉద్దేశంతో కొందరు పేదలు ఆశపడి అధిక వడ్డీలకు తీసుకుని తిరిగి చెల్లించడంలో ఆలస్యం కావడంతో భౌతిక దాడులు చేస్తూ పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా అధికార బలంతో పాటు కండబలంతో చిరు వ్యాపారస్తులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధిక వడ్డీల పేరుతో ప్రజలను పీడిస్తున్న వారి పైన పిడి యాక్ట్ నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఇట్టి సమావేశంలో సిపిఐ టౌన్ సెక్రెటరీ మునీర్, రఘు,రవీందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ధారూర్ మండలం వికలాంగుల సంఘం అధ్యక్షులుగా బాలరాజ్ ఎన్నిక

ధారూర్ మార్చ్ 24 (ప్రజా జ్యోతి) వికారాబాద్ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మండల కేంద్రంలోని వికలాంగుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మండల వికలాంగుల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల వికలాంగుల సంఘం అధ్యక్షునిగా కొంపల్లి గ్రామానికి చెందిన బాలరాజ్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని వికలాంగులకు ప్రతినెల ఇచ్చే ఆసరా పెన్షన్ లను సరైన సమయంలో ఇవ్వడం లేదని ప్రతినెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు వికలాంగులకు పెన్షన్లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లాలో ఉన్న వికలాంగులకు ఉపాధి చూపించాలని అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సరైన సమయంలో వికలాంగులకు పెన్షన్లు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు.మండల అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జానీ,మహేష్,పాండు,ఆశయ్య గోరయ్య,భాస్కర్, రామచంద్రయ్య,మక్బుద్, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ డబ్బు లు సీజ్ చేసిన కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి

కొడంగల్ మార్చి 24 ప్రజా జ్యోతి న్యూస్ :: ప్రస్తుతం దేశంలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో 50 వేలకు మించి నగదును తీసుకువెళ్తే ఆ డబ్బులకు సరిపడా లెక్క చూపించాల్సి ఉంటుందని లెక్క పత్రములు చూపించని యెడల ఆ డబ్బులను సీజ్ చేయాల్సి వస్తుందని ఓ పక్క పోలీసులు , ఎన్నికల అధికారులు పదే పదే ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు గురించి ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా సామాజిక మాధ్యమం లో ప్రజలను చైతన్య పరుస్తున్న కొంతమంది ఏమైతదిలే చూసుకుందాం అనుకుంటున్నారని పోలీసులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కోడంగల్




మండలము కస్తూరి పల్లి చెక్పోస్ట్ దగ్గర ఆదివారం ఎస్సై భరత్ రెడ్డి తనిఖీలు చేపట్టిన క్రమంలో కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న కారుని తనిఖీ చేయగా 288000 వేల రూపాయలు పట్టుబడ్డాయని ఈ డబ్బుకు సరిపడా లెక్క పత్రాలు చూపించమని కారులోని వ్యక్తులకు అడుగగ చూపించలేకపోయారని వారిని కొడంగల్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఎన్నికల నిబంధనల ప్రకారం వారిపై కేసు నమోదు చేసి రెండు లక్షల 888 వేల రూపాయలను ఎలక్షన్ కమిషన్ అధికారులకు అప్పగించామని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయలకు మించి తీసుకపోరాదని ప్రజలందరూ గమనించాలని అధికారులకు సహకరించాలనికోరారు.

## జీవన్గి గ్రామంలో వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం

బషీరాబాద్ మార్చి 24 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఆదివారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి ఆదేశాలనుసారం గ్రామాలలో కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో కళాజాత బృందం చైల్డ్ మ్యారేజ్, సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, చట్టాలపై అవగాహన, ట్రాఫిక్ రూల్స్ పై, ఆడవారిపై చైల్డ్ పై జరిగే అన్యాయం, పర్యావసనం గురించి కళాజాత బృందం వారు గ్రామ ప్రజలకు అర్థమయ్యే పాటల ద్వారా మాటల ద్వారా చక్కటి అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు మా గ్రామానికి ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు, మా గ్రామం తరపు నుండి ఎస్పీ కోటిరెడ్డి, ఎస్ఐ రమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో ఎస్సై మాట్లాడుతూ చిన్నతనంలో బాల్య వివాహాలు చేయదు, ప్రతి ఒక్కరు బైక్ నడిపేవారు






హెల్మెంట్ ధరించాలి, సైబర్ నేరగాలతోని మోసాలు చాలా జరుగుతున్నాయి, ఫోన్ ద్వారా ఓటిపి అడిగి అమౌంట్ గుంచుకోవడం జరుగుతుంది దీనిపై చాలా జాగ్రత్తగా ఉండాలని, 100 డైల్ నెంబర్ ను అవసరమున్నప్పుడు వాడుకోవాలని సూచించారు, ఇట్టి అంశాలపై అందరు జాగ్రత్త పాటించాలని, పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, గ్రామ ఎంపిటిసి,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా పీసరి గోపాల్ రెడ్డి

- **పీసరి గోపాల్ రెడ్డికి నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు జక్య రవీందర్ రెడ్డి**
- **రైతుల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం పోరాడుతా**
- **కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పీసరి గోపాల్ రెడ్డి**

చేవెళ్ల మార్చి 24 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా నూతన కార్యదర్శిని ఎన్నుకున్నారు. రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్య రవిందర్ రెడ్డి అధ్యక్షతన చేవెళ్ల మండలం పలుగుట్ట గ్రామానికి చెందిన పీసరి గోపాల్ రెడ్డిని ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి సిద్ధాంతాలు ఆదర్శాలకు అంకితమై నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని సహాయ కార్యకర్తలను పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాలలో కలిసి చురుగ్గా పాల్గొంటానని జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరింప చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తమపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి నా ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తమ కర్తవ్యన్ని వమ్ము చేయక అంకితభావంతో పనిచేస్తానని పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తూ పార్టీ పటిష్టమైన నిర్మాణంలో బాధ్యతాయుతంగా పని చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరేలా కృషి చేస్తానన్నారు. రైతుల హక్కులకు వారి ప్రయోజనాల కోసం పోరాటం చేస్తానన్నారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోర నరసింహారెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి జి వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు దేవర పాండు రంగారెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉమా శంకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాస్ట్రోల్-బీపీ బ్రాండ్ అంబాసిడర్గా షారూఖ్ ఖాన్

హైదరాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి) : క్యాస్ట్రోల్, బీపీ గ్రూప్ అనుబంధ సంస్థ బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ బాలీవుడ్ సూపర్ స్టార్ షారూఖ్ ఖాన్తో ను నియమించినట్లు బీపీ ఇండియా ప్రెసిడెంట్ శశి ముకుందన్, కాస్ట్రోల్ లిమిటెడ్ ఎండీ సందీప్ సాంగ్వాన్ లు సంయుక్తంగా ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో షారూఖ్ ఖాన్ తమ విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రదర్శిస్తూ బీపీ, క్యాస్ట్రోల్ కోసం డిజిటల్, ప్రింట్, టీవీ ప్రచారాలలో కనిపిస్తారని తెలిపారు. షారుఖ్ ఖాన్తో అనుబంధం ఆటోమోటివ్ పరిశ్రమలో అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

## తోటి మిత్రుడిని ఆదుకున్న బాల్య స్నేహితులు

**- ఆమనగల్లు నలంద హై స్కూల్ 2006-2007 బ్యాచ్**

ఆమనగల్లు, మార్చ్ 24 ప్రజా జ్యోతి రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన బొక్క భాస్కర్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న భాస్కర్ బాల్య మిత్రులు, ఆమనగల్లు నలంద హై స్కూల్ 2006-



2007, 10 వ తరగతి విద్యార్థులు, ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి అధ్యక్షుడు షేక్ టిప్పు సుల్తాన్ ఆధ్వర్యంలో తోటి మిత్రులతో కలిసి భాస్కర్ ను పరామర్శించి వైద్య కర్చుల నిమిత్తం 50 వేళ రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడిగే. లక్ష్మణ్, వాస. భారత్, మాడుగుల. ప్రకాష్, కాలే. శివ కుమార్, కోరే. రవి, ఎండి. ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ వనరుల సంరక్షణ కోసం నిరంతర కృషి

**గాంధీ సంస్థల ఛైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సూచనతో కార్యక్రమాలు**
**గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, మార్చి 24 (ప్రజా జ్యోతి) : ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జలమండలి గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 22 నుండి మార్చి 28 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిపి కృష్ణారావు ప్రిన్సిపల్ ఉజ్జని మంజుల ఆధ్వర్యంలో గాంధీ సమస్యల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు విజ్ఞాన యాత్రను నిర్వహించడం జరిగింది జలమండలి ఆధ్వర్యంలో నిర్మించిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ ని విద్యార్థులు సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో సాంకేతికపరమైన అంశాలను గురించి ఇంకుడు గుంతల యొక్క వివిధ రూపాలను మరియు వాటి ఆవశ్యకతను గురించి జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ విద్యార్థులకు క్షేత్ర సందర్శనలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. అదేవిధంగా వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడమే కాకుండా ఉన్న నీటిని వృధా కాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా నీటి పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే కనిపించినట్లయితే వారికి సున్నితంగా తెలియ జేయాలన్నారు. నేడు నీటిని పొదుపు చేసుకోకపోతే రేపటి తరానికి కాదు నేడు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనడానికి ఉదాహరణంగా కర్ణాటక తమిళనాడు ఉదంతాలు మనకు కళ్ళ ముందు కనపడుతున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ జల సంరక్షణ కోసం వాటర్ వారియర్స్ గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జల సంరక్షణపై అవగాహనను తమ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు విజ్ఞాన యాత్ర క్షేత్ర సందర్శన ద్వారా వివరిస్తున్న టినిటీ పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తూ వారు మన్ముందు మరిన్ని కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని జలమండలి రూపొందించిన అవగాహన కార్యక్రమాలను అంది పుచ్చుకొని గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డివిజన్ సిక్స్ జనరల్ మేనేజర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి తరానికి భావిభారత పౌరులు కాబోయే డాక్టర్లు ఇంజనీర్లు వివిధ విభాగాలను నడిపించే మేధావులుగా తీర్చి దిద్దబడతారు కావున సమాజం పట్ల సహజ వనరుల పట్ల అవగాహనతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రయత్నంలో ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందిస్తున్నాం అన్నారు. జర సంరక్షణలో పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలలో గాంధీ సంస్థలు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో లావాపేక్ష లేకుండా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ నేటి దినోత్సవం కార్యక్రమాలను పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్రినిటీ ఎడ్యుకేషనల్ సొసైటీస్ చైర్మన్ కెవిబి రామచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వం ముందు చూపుతో అందరికీ అవగాహన కల్పించే విధంగా దాదాపు 40 రకాలుగా వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని పద్ధతులను జూబ్లీహిల్స్ నెంబర్ వన్ జలమండలి రైన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్క్ లో ఏర్పాటు చేయటం ఎంతో ఉపయోగకరంగా మంచి సాంకేతిక పరమైన సలహాలు సూచనలు క్షేత్రస్థాయిలో తెలుసుకునేలా నిర్మించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులు జాల సత్యనారాయణ, హరిశంకర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. అనంతరం థీమ్ పార్క్ ఇండోర్లో గల అంశాలను గురించి వివరించడం జరిగింది. మాట్లాడే చెట్టు వాటర్ క్వాంటిటీ వివిధ పంటలకు ఎంత నీరు అవసర పడుతుందో వివరించడం జరిగింది. అదేవిధంగా చోటా భీమ్ వాటర్ డ్రాప్ స్టోరీస్ స్క్రీన్ పై చూపించడం జరిగింది. తదానంతరం ఫీల్డ్ మరియు ఇండోర్ అంశాల గురించి మెదడుకు మేత మాదిరిగా సూక్ష్మ ప్రశ్నలు అడిగి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గాంధీ సంస్థలు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి పాటలు పాడడం జరిగింది ప్రణీత్ భార్గవ్ సతీష్ శివారెడ్డి రఘు సాయి ప్రణంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం విశ్వకార్మ యోజన పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

యాలాల్ మార్చి 23 ప్రజా జ్యోతి పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఓబిసి కన్వీనర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం యాలాల మండల కేంద్రంలో నిర్వహించిన ఓబీసీ



మోర్చా సామాజిక సమ్మేళ కార్యక్రమంలో యాదాల మండల బిజెపి అధ్యక్షులు జంగం యాదగిరి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి అనేక సంక్షేమ పథకాలను దేశ ప్రజల కోసం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ పథకానికి ప్రధానమంత్రి సాక్షిగా ఉండడమే కాకుండా మనకు పూర్తి భద్రతలు అందించే గొప్ప పథకం ఈ విశ్వకర్మ యోజన పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ మహారాజ్, బొప్పి శ్రీహరి, బాలి శివ కుమార్, కృష్ణ ముదిరాజ్ , సంగేమ్ వెంకటేష్, శ్రీశైలం, బంటారం భద్రశ్వర్ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఓబీసీ బీజేపీ కార్యావర్గాన్ని ఎంపిక చేశి నియామక పత్రాలను అందజేశారు.

## ఆటో డ్రైవర్ కు అండగా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్

**- ఐదువేల సహాయం అందించిన శివానంద్**

తాండూర్ మార్చ్ 24 ప్రజా జ్యోతి :- వడ్డీ వ్యాపారి చేతిలో తీవ్ర అవమానానికి గురైన ఆటో డ్రైవర్ బాలయ్యకు సీనియర్ పాత్రికేయుడు శివానంద్ సింగ్ అండగా నిలిచాడు. ఆర్థిక ఇబ్బందులతో రూ 6వేల 500 కే వడ్డీ వ్యాపారి క్రూరత్వానికి బలైన ఆటో డ్రైవర్



బాలయ్యను పరామర్శించిన వి6 ఛానల్ సీనియర్ జర్నలిస్టు శివానంద్ సింగ్ ఠాగూర్ తెరవంతో సహాయంగా రూ 5 వేల రూపాయలను అందించారు. ప్రతి ఒక్కరికి కష్టాలు అనేవి సాధారణంగా ఉంటాయన్నారు. వడ్డీ వ్యాపరి వద్ద తీసుకున్న అప్పు చెల్లించలేకపోవడంతో వడ్డీ వ్యాపరి చేతిలో తీవ్ర ఇబ్బందులతో మనోవేదనకు గురైన బాలయ్యను ఓ దర్చారు. ఎలాంటి దిగులు పెట్టుకోకు అన్ని చట్టం చూసుకుంటుంది అంటూ అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి క్యాలెండర్స్ బ్యాగులు పంపిణీ చేసిన బిజెపి మండల ఉపాధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్.

నవాబుపేట్ మార్చి 24 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామంలో బిజెపి క్యాలెండర్స్ బ్యాగులను బిజెపి మండల ఉపాధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్ ఆదివారం నాడు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ...హెూలీ పండుగ సందర్భంగా బిజెపి క్యాలెండర్స్ బ్యాగులను ప్రజలకు అందజేశామని గ్రామ ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చారి, పాండురంగారెడ్డి, రామకృష్ణారెడ్డి,శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు తెలిపిన

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 24(ప్రజా జ్యోతి): హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోట చేర్చే ఈ హెూలీ వేడుకను



ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. మన సంస్కృతి, సాంప్రదాయాల కనుగుణంగా జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హెూలీ వేడుక జరుపుకోవాలని కలెక్టర్ అభిలషించారు.

## మోత్కులగూడెం వాసికి వైద్య శాఖలో రాష్ట్ర స్థాయి అవార్డు




టి బి ల్యాబ్ సూపర్ వైజర్‌గా ఉత్తమ సేవలు

మిగితా ఉద్యోగులకు ఆదర్శంగా విధుల నిర్వహణ

**జమ్మికుంట, మార్చి 24(ప్రజా జ్యోతి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ పెద్దపల్లి జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో టి.బి ల్యాబ్ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తు వారు అందించిన సేవలకు గాను ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 24న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఆవరణములో అవార్డు అందుకున్నారు.. హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి ఆవరణములో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ ఫెయిర్ అధికారి రవీందర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సుమలత ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర టి. బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం చేతుల మీదుగా టి. బి ల్యాబ్ సూపర్ వైజర్ గా పొనగంటి సంపత్ రెండవసారి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. సంపత్ పటేల్ చేస్తున్న సేవకు ఇది నిదర్శనమని, ప్రతి కేసును ఇంటి పేరుతో సహా గుర్తుంచుకొని ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తారని పెద్దపల్లి జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ , డా.సుధాకర్ రెడ్డి(ఎస్టీఈపీ) కొనియాడారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో వారిని ఘనంగా సన్మానించారు.తమ గ్రామ నివాసి ఇలా రెండవ సారి రాష్ట్రస్తాయి అవార్డు పొందడం చాలా సంతోషదాయకమని, సంపత్ పటేల్ సేవలు ప్రశంసనీయమని మోత్కులగూడెం చెందిన డాక్టర్ ఊడ్గుల సురేష్, డాక్టర్ కామిశెట్టి కిషోర్, పలువురు గ్రామ పెద్దలు,తోటి మిత్రులు,కుటుంబ సభ్యులు సంపత్ పటేల్ కు అభినందనలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు

**కోరుట్ల మార్చ్ 24 ప్రజా జ్యోతి:** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మూర్తి మంత్ర హవనం సముద్రాల శ్రీరామమాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించరు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాల అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. గత మూడు రోజుల నుంచి స్వామివారికి నిత్య పూజతో పాటు అభిషేకాలు నిర్వహిస్తున్నారు, స్వామివారి వైదిక నిర్వహణలో విజ్ఞాయగా చార్యులు వేతోప్తంగా వేదాలను చదువుతూ విజ్ఞ్యాగాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీరామాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి అర్చకులు శ్రీనివాసాచార్యులు శివకుమారాచార్యులు మాధవాచార్యులు శ్రీకాంతాచార్యులు సిద్ధిక్ చౌటుకూరి అంజయ్య గౌడ్ ముత్యాల గంగాధర్ వెంకటేశ్వర్ రావు కోటగిరి మహేష్ గంగాధర్ పురుషోత్తం చిలుక గంగాధర్ రంగు రమేష్ శ్రీనివాస్ సతీష్ భూమయ్య చందు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హవాయి కార్చిచ్చు మృతులకు ప్రగాఢ సానుభూతి

– నివాళులర్పించిన రైతు సంఘం నాయకుడు పురుషోత్తం రెడ్డి



**మంథని, మార్చి 24 (ప్రజా జ్యోతి)** అమెరికాలో హవాయి కార్చిచ్చు ప్రమాదంలో చనిపోయిన మృతులకు హవాయి మాయి దీవులలో మంథని డివిజన్ రైతు సంఘం నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి ఆదివారం ఘనంగా నివాళు లర్పించారు.ఈ ప్రమాదంలో ఎందరో అసువులు బాసారు .అమెరికా పర్యటనలో ఉన్న మూల పురుషోత్తం రెడ్డి ప్రమాద స్థలికి వెళ్లి మృతి చెందిన వారికి అంజలి ఘటించిప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారతీయులు ఎందరో మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన వారు ఏ దేశానికి చెందిన వారైనా సానుభూతి సంతాపం తెలపడం భారతీయ సంస్కృతిలో భాగమని ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు.

## కమనీయం లక్ష్మీవేంకటేశ్వరుడి కల్యాణం





**కథలాపూర్, మార్చి 24(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తకళ్ళపెల్లి గ్రామంలో ఆండాళ్ సమేత శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం.. రమనీయంగా నిర్వహించారు. శ్రీవారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీనివాసుని విశేష కళ్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్చారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్థాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. స్వామివారి కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం, అలంకరణ సేవ, మహామంగళ హారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అర్చకుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ తంతును జరిపించారు. మహోత్సవానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవ్వగా పూర్ణకుంభతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపెల్లి వినోద్ కుమార్ ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ జిల్లా సత్యం, మాజీ సర్పంచ్ మొలిగే లక్ష్మి శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## హత్యా యత్నం కేసులు వ్యక్తి అరెస్ట్

**వేములవాడ, మార్చి 24, (ప్రజాజ్యోతి):** హత్యా యత్నం కేసులో న్యూ అర్బన్ కాలనీకి చెందిన అన్నాలదాస్ శ్రీనివాస్ ను అరెస్ట్ చేసి, జ్యూడిషల్ కస్టడీకి పంపించినట్లు వేములవాడ సీఐ కరుణాకర్ తెలిపారు. వివరాలలో కేళితే అన్నాలదాస్ శ్రీనివాస్ కు బూర దీపతో గత 3సంవత్సరా ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు అమ్మాయిలు. దాదాపు 2 సంవత్సరాల నుండి భార్య దీపను వేదిస్తున్నాడు. మార్చి 17న రాత్రి 11 గంటల సమయంలో శ్రీనివాస్ మద్యం సేవించి, భార్య దీపను బీర్ సీసాతో తల, ముక్కు, కడుపులో దాడి చేశాడు. దీంతో దీపకు రక్తపు గాయాలు అయ్యాయి. అడ్డుగా వచ్చిన దీప తల్లిని చేతులతో దాడి చేసి, పారిపోయాడు. దీనిపై మార్చి 18న బాధితురాలు దీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. పోలీసులు కేసు నవోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జగిత్యాల రహదారి మార్గంలో వెహికల్ చెకింగ్ చేపట్టాగా, నిందితుడు అన్నాలదాస్ శ్రీనివాస్ పోలీసులకు పట్టుబడ్డాడు.

## గంగాపురిలో పగిలిన మిషన్ భగీరథ ప్రధాన గ్రిడ్ పైప్ లైన్

– వృధా పోతున్న త్రాగు నీరు – పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు



**మంథని, మార్చి 24 (ప్రజాజ్యోతి)** మంథని మునిసిపాలిటీ పరిధిలోని గంగాపురి స్టేజి నుండి ముత్తారం వైపు వేసిన మిషన్ భగీరథ ప్రధాన గ్రిడ్డు పైప్ లైన్ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పగిలిపోవడంతో నీళ్లు వృధాగా పోతున్నాయి. వృధాగా పోతున్న నీటితో గంగాపురిలోని డ్రైనేజీలు మురుగు నీటితో నిండి పొంగిపొర్లుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ ను మరమ్మతు

## కోల్వాయి గ్రామంలో డెంటల్ హెల్త్ క్యాంపు



**బీరుపూర్, మార్చి 24 (ప్రజాజ్యోతి):** బీరుపూర్ మండలం కోల్వాయి గ్రామంలో భారత్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ నయీమ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కోల్వాయి గ్రామంలోని ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 150 మంది రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. దంతాలకు సంబంధించిన ఏ అనారోగ్య సమస్యలు ఉన్నా డాక్టర్ ను వెంటనే సంప్రదించి దంత సమస్యల నుండి రక్షించుకోవలని డాక్టర్ నయీమ్ సలహాలు సూచనాలు చేశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ చౌరస్తా గొల్లపల్లి రోడ్డులో భారత్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ ను సంప్రదించలని వైద్య ఖర్చుల మొత్తంలో 40 శాతం మినహాయింపు ఉంటుందని డాక్టర్ తెలిపారు.

## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో

● మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఎగ్గెటి సందానందం



**జమ్మికుంట,మార్చి24 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒళ్ళు,నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని జమ్మికుంట మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గేటి సదానందం హెచ్చరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వెయ్యకపోతే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను బెదిరించి ప్రలోభాలకు గురిచేసి గెలిచినటువంటి కౌశిక్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కష్టపడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎదిగినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ నీ విమర్శించడం తనకు తగదన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి డబ్బులకు,పదవికి ఆశపడి పార్టీ మారినటువంటి కౌశిక్ రెడ్డి నికార్సైన తెలంగాణ ఉద్యమ కారుని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు వాళ్ళించినట్లు ఉందాని,కాంగ్రెస్ నాయకుల పైన ప్రభుత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి ఉండదని, రానున్న ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి. ఎగేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో 12వ గిరిప్రదక్షిణ





**మల్యాల, మార్చి 24 (ప్రజాజ్యోతి) :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు పుణ్యక్షేత్ర 12 వ గిరి ప్రదక్షిణ ఆదివారం చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహారాజ్ నేతృత్వంలో 100 మంది సాధువులు,800 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మల్యాల మండలం మరియు కొండగట్టు స్థానిక భక్తులు పాల్గొన్నారు. వారికి మార్గ మధ్యలో మజ్జిగ,మంచి నీరు,అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

## వసంతాల కేలి రంగుల రంగోళి

– నేడు హోలీ పండుగ





**మంథని, మార్చి 24 (ప్రజా జ్యోతి)** భారత దేశంలో అతి ముఖ్యమైన పండుగ హోలీ. ఈ వేడుకను ఒక్కో ప్రదేశంలో ఒక్కోలా ఆనందోత్సహాలతో జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ప్రతి పర్వదినానికి ప్రత్యేక నేపథ్యంతో పాటు వివిధ ప్రయోజనాలు ముడిపడి ఉంటాయి. అలాగే రంగుల పండుగ హోలీ కేవలం సంతోషకరమైన వేడుకలకు మాత్రమే పరిమితం కాదు. ఈ సంవత్సరం హోలీనీ 2024 మార్చి 25న జరుపుకొనున్నారు. హోలీ పండుగ అనేది ఆశీర్వాదాలు, కోరికలను నెరవేర్చుకోవడానికి సరైన సమయం. చిన్న పెద్ద అందరూ కలిసి హోలీ పండుగను సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో చేసుకుంటారు. వసంతాలతో రంగుల రంగేళి హోలీని దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క లాగా జరుపుకుంటారు. అయితే మన దేశంలోని బర్సాన ప్రదేశం చాలా ప్రసిద్ధి ఇక్కడ హోలీ రోజున రాధా రాణి ఆలయంలో లాత్ మార్ అనే క్రీడను ఆడతారు. లాక్ మార్ హోలీలో కొన్ని వేల మంది సాక్షిగా స్త్రీలు పురుషులను కర్రలతో పడతారు అయితే పురుషులు మాత్రం ఆ లాటి దెబ్బలు తమపై పడకుండా దాలు లేదా కీళ్లతో తమను రక్షించుకుంటారు. మహిళలంతా హోలీ పాటలను పెద్దగా శ్రీ రాదే లేదా శ్రీకృష్ణ అంటూ పాడతారు. పరిశుద్ధమైన బ్రజ్ మండలం హోలీ పాటలను పాడుతారు. గ్రామం నుంచి వచ్చే పురుషుల కోసం మహిళలంతా కర్రలతో ఎదురుచూస్తూ ఉంటారు.ఆ పురుషులు ఊరిలోకి అడుగుపెట్టగానే లాఠీలతో తరుముతూ రంగులు పులుముతూ పరుగులు పెడుతూ సందడి చేస్తారు.ఈ సాంప్రదాయం శ్రీకృష్ణుడు గోపికల మధ్య జరిగిన కథకు అనుసంధానంగా చెప్పుకుంటారు.బర్సా నాలో చిన్న యుద్ధ పోటీలు పాటలు నృత్యాలు కార్యక్రమాలు నిర్వహించుకుంటారు.ఇక మరో ప్రదేశం అయిన మధుర సమీపంలో దౌజీ అనే గ్రామంలో హోలీ మరుసటి రోజు వేడుకలు నిర్వహించుకుంటారు.ఈ వేడుకల్లో పురుషులు స్త్రీలు రంగులు జల్లుకోవడంతోపాటు ఎంతో కోలాహలంగా ఈ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు రాత్రి హోలిక దహన్ నిర్వహిస్తారు. కాగా ఈ ఏడాది హోలీ పండుగ సందర్భంగా చంద్రగ్రహణం ఏర్పడనుంది.

## సింగరేణి పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

– ఏప్రిల్‌లో జనరల్ బాడీ సమావేశం

– టీబీజీకేఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి




**గోదావరిఖని, మార్చి 24 (ప్రజా జ్యోతి)** సింగరేణి సంస్థ పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి తేల్చి చెప్పారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో యూనియన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమ కార్యాచరణను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 30 మంది సభ్యులతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చర్చల కమిటీ ప్రతినిధులు, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉంటారని , కార్మిక సంఘం నిబంధనల మేరకు యూనియన్ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కార్మిక వర్గ సంక్షేమం, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. రానున్న కాలంలో గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని,ఏప్రిల్ లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు రాజిరెడ్డి తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో పరువు తీర్మానాలు చేశామన్నారు. సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడానికి అనుగుణంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త గనులు ప్రారంభించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచే విధంగా పోరాట కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించినట్లు రాజిరెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు నూనె కొమురయ్య ,మాదాసి రామమూర్తి, పర్ల పల్లి రవి, ఎల్ .వెంకటేష్, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్ ,చెలుకలపల్లి శ్రీనివాస్, పల్లె సురేందర్, సర్వోత్తమ్ రెడ్డి ,పులిపాక శంకర్, బొగ్గుల సాయి ,ఉప్పులేటి తిరుపతి ,గడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఎస్పీకి పిట్టల భూమేష్, లింగంపల్లి మధుకర్ రాజీనామా




**సిరిసిల్ల, మార్చి 24, (ప్రజాజ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పిట్టల భూమేష్ ముదిరాజ్, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధూకర్ రాజీనామా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన మహనీయుల పోరాటాలను తెలుసుకుని, గత రెండున్నర దశాబ్దాల పాటు బహుజన సమాజ్ పార్టీలో కొనసాగామని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో బెహెన్జీ మాయావతి నాయకత్వంపై అపారమైన గౌరవం ఉందని, రాష్ట్ర రాజకీయ పరిణామాల వలనే పార్టీని వీడాల్సి వస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహుజన వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రత్యామ్నాయ పోరాటాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. వాటితో పాటు బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్, జజ్జరి నర్సయ్య ముదిరాజ్, సామల వెంకన్న, మకుటం శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్లారెడ్డిపేట మండల కో-ఆర్డినేటర్ గునిగంటి చిరంజీవి తదితరులు తన వెంట రాజీనామా ప్రకటించారు. వారి రాజీనామా లేఖలను బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మంతాపురం బాలయ్య, అధ్యక్షులు మంద ప్రభాకర్ పంపిచినట్లు తెలిపారు.

# అమేథీ, రాయబరేలీలను వదులుకున్నట్లేనా ?

## ఆసక్తి చూపని రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ జాబితాలో కానరాని వీరి పేర్లు

న్యూఢిల్లీ,మార్చి24: కాంగ్రెస్ జాబితాలు విడుదలవుతున్నా ప్రధాన స్థానాల్లో మాత్రం అభ్యర్థులు ఎవరన్నది కొలిక్కి రావడం లేదు. ఇందులో యూపిలోని రాయబరేలి, అమేథీ స్థానాలు ఉన్నాయి. తాజా జాబితాలో కూడా ఈ స్థానాలపై స్పష్టత రాలేదు. రాహుల్ కూడా మళ్లీ వయనాడ్‌నే ఎంచుకున్నారు. ప్రియాంక రాయబరేలి నుంచి పోటీకి దిగుతారని ప్రచారం సాగింది. అయినా స్పష్టత రావడం లేదు. అమేథీ, రాయ్‌బరేలీ.. ఈ పేర్లు వినగానే గాంధీల కుటుంబమే గుర్తుకువస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోని అత్యంత కీలకమైన ఈ రెండు నియోజకవర్గాలు తొలి నుంచీ గాంధీల కుటుంబానికి కంచుకోటలుగా



నిలుస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు వీటికి బీటలు వారాయి. నియోజకవర్గాలపై గాంధీల పట్టు చేజారుతున్నది. ఈ రెండు స్థానాలలో ఈసారి రాయబరేలీ నుంచి ప్రియాంక గాంధీ, అమేథీ నుంచి రాహుల్‌గాంధీ బరిలోకి దిగుతారని అందరూ భావిస్తుండగా.. వారు మాత్రం నిరాసక్తత చూపుతున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీలో బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్‌గాంధీ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలో ఈసారి మళ్లీ అక్కడ పోటీచేసేందుకు ఆయన వెనుకడుగు వేస్తున్నారు. ఇక రాయబరేలి నుంచి వరుసగా ఐదుసార్లు లోక్‌సభ ఎన్నికైన సోనియాగాంధీ.. ఈ సారి లోక్‌సభ బరి నుంచి తప్పుకున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో రాజస్థాన్ నుంచి గెలుపొందారు. దీంతో రాయబరేలీ స్థానం నుంచి ఈసారి ఆమె కుమార్తె ప్రియాంక వాద్రాను బరిలోకి దించాలని కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ కమిటీ తీర్మానం చేసింది. అయితే ప్రియాంక మాత్రం అందుకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అమేథీ నియోజకవర్గం 1967 నుంచి గాంధీలకు పెట్టనికోటగా ఉన్నది. ఇందిరాగాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ 1980లో అమేథీ నుంచి గెలుపొందారు. ఆయన మరణించిన తరువాత రాజీవ్‌గాంధీ 1981లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించారు. ఆయన 1991లో హత్యకు గురయ్యేవరకు ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం సోనియాగాంధీ 1999లో గెలుపొందగా, 2004లో రాహుల్‌గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2019 వరకు రాహుల్ ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మొదటిసారిగా బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో 55వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే ఈ పరిస్థితిని గమనించే ఆయన గత ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేసి అక్కడ గెలుపొందారు. ఇప్పుడు కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. అమేథీ, రాయబరేలీలో బిజెపిదే విజయమని నేతలు ప్రకటిస్తున్నారు. దీంతో వారు గెలుస్తారా లేదా అన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో వారు పోటీకి దిగుతారా లేదా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఇక్కడి నుంచి ఎవరిని దింపుతుందన్న చర్చ సాగుతోంది.

# జలమే మానవాళికి జీవనాధారం

## ప్రపంచ జల దినోత్సవం వేళ నీటి సమస్యలు కర్నాటక ఉదంతం మేలుకొలుపు కావాలి

బెంగళూరు,మార్చి24: బెంగళూరులో నీటి సమస్య తీవ్రం కావడంతో మనమెంతగా దూరదృష్టి లేకుండా మనుగడ సాగిస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. నీటి వనరులను ధ్వసం చేయడం, చెరువుల, కాలువను ధ్వసం చేయడం వల్ల తీరని నీటి సమస్యను ఎదుర్కొంటున్నాం. తాగడానికి నానా తంటాలు పడుతున్నాం. కర్నాటక పరిస్థితులు మనకు ఓ హెచ్చరిక కావాలి. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం



ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్దాలు జరిగే రోజులు కూడా రానున్నాయనడంలో ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే ఐక్యారాజ్య సమితి 'ప్రపంచ జల దినోత్సవం' అంటే వరల్డ్ వాటర్ డే ను నిర్వహిస్తున్నది. ప్రతియేటా మార్చి 22న దీనిని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వరల్డ్ వాటర్ డే.. పది ఆసక్తికర విషయాలు గగమనించాలి. ప్రపంచంలో నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి శుద్ధమైన తాగునీరు దొరకడం లేదు. 2050 నాటికి భూమి మీద నివసిస్తున్న వారిలో సుమారు 5.7 బిలియన్ల అంటే 500 కోట్ల మంది సంవత్సరానికి ఒక నెల పాటు నీటి కొరత ఎదుర్కొన నున్నారని అంచనా. మంచి నీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రతి యేటా 3,60,000 వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. గ్లోబల్ వార్మింగ్‌ను పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేస్తే వాతావరణ ప్రేరిత నీటి ఒత్తిడిని 50 శాతం వరకు తగ్గించవచ్చు. గత దశాబ్దంలో 90 శాతానికి పైగా విపత్తులు తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగానే తలెత్తాయి. 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఇంధన డిమాండ్ 25 శాతానికి, నీటి డిమాండ్ 50 శాతానికి పైగా పెరగనుందని అంచనా. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. 2018-2028 దశాబ్దాన్ని 'వాటర్ ఫర్ సస్టెనెబుల్ డెవలప్‌మెంట్'గా ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సగానికంటే ఎక్కువ స్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు లేవు. కనీసం చేతులు కడుక్కోవడానికి నీరు, సబ్బు కూడా అందుబాటులో లేని స్కూళ్లు కూడా చాలా ఉన్నాయి. అపరిశుభ్రమైన నీరు తాగి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 2,97,000 మంది అంటే సుమారు రోజుకు 800 మంది పిల్లలు అతిసారం బారిన పడి చనిపోతున్నారు. ఈ కారణాల చేత ప్రతి ఒక్కరూ నీటి ఆవశ్యకతను గుర్తించి వాననీటిని ఒడిసి పట్టడమే కాకుండా,నీటినిజాగ్రత్తగా వాడుకునే విధంగా వ్యవహరించాలి.

# భారత్‌లో విలీనం కానున్న పీవోకే

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్లు వస్తునందున దాన్ని బలవంతంగా ఆక్రమించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయాన్ని తాను గతంలో కూడా చెప్పినట్లు గుర్తిచేశారు. ఇటీవలే పాక్ ప్రధాని షేబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలకు గాను రాజ్ నాథ్ సింగ్ బదులిచ్చారు. సైనికులతో పాటుగా హెూలీ వేడుకలు జరుపుకుంటున్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పీవోకేపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన్ను కాశ్మీర్ పై పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలకు గాను మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. కశ్మీర్ ను పాక్ వాళ్లు ఎప్పుడైనా స్వాధీనం చేసుకోగలరా అని ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి వారు ఆందోళన చెందాల్సి అవసరం ఉందన్నారు. అక్కడ దాడి చేసి ఆక్రమించుకోవాల్సిన అవసరం ఉండదని ఏడాదిన్నర కిందటే తాను చెప్పానన్నారు.

అక్కడి ప్రజలే స్వయంగా భారత్ లో విలీనం కావాలని డిమాండ్లు చేస్తున్నారని అన్నారు. పీవోకేపై భారత్ ప్రభుత్వం ఏమైన ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందా అని ప్రశ్నకు కూడా ఆయనకు ఎదురైంది. ఈ విషయంలో ఇంతకంటే ఎక్కువ చెప్పలేనని అన్నారు. భారత్ ఏ దేశంపైనా దాడి చేయదని.. అలా దాడికి పాల్పడి ఇతర దేశాలకు చెందిన భూమిని ఆక్రమించుకోదని తేల్చి చెప్పారు. ఎవరైనా భారత్ పై దాడిచేస్తే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పీవోకే విషయం గతంలోనూ, ప్రస్తుతం అదే జరుగుతోందన్నారు. లద్దాఖ్ లోని లేహ్ సైనిక స్థావరం వద్ద రాజ్ నాథ్ సింగ్ హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు అనుకూలంగా గత వందరోజుల పాలన



మొదటిపేజీ తరువాయి..

ఫలితాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ.. తమతమ పార్టీల బలోపేతానికి కృషి చేసే ఆలోచనల పడ్డారు అగ్రనేతలు. పార్లమెంటులో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం.

అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి నియామకమైన నాటి నుంచి తనదైన శైలిలో ముందుకు పోతున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధ్యక్ష పదవిని చేతబూని.. అంపశయమీద ఉన్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఊపిరి పోశారని రాజకీయ విశ్లేషకులు అప్పుడే చెప్పారు. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్నట్లు ఉన్న రేవంత్ రెడ్డికి.. పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు సాధించడం సవాల్ లాంటిదే. సర్వేల్లో చూస్తే.. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం ఉంది.. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.


# పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

## తయారీదారులను ప్రోత్సహించనున్న ప్రభుత్వం విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటే అసలు సమస్య

న్యూఢిల్లీ,మార్చి24: ప్రస్తుతం అడ్డూ అదుపు



లేకుండా పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. ఇక చమురు ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో



138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

### రంగులు విరబూసింది ఎక్కడ?

పేదరికంతో మోడువారిన
మా బతుకుల్లో
రంగులు వెలిసిపోవడం తప్ప
విరబూసింది ఎక్కడ..?

ఆశల ఇంద్రధనస్సు కోసం
నిత్యం ఆరాటపడటమే తప్ప
అది అంది.. మా కలలు
సాకారమయ్యింది ఎప్పుడు..?

బంగారు బాట కోసం
ముళ్ళు, రాళ్లు ఏరడం తప్ప
ఆ దారెంట నడిచే అవకాశం
వచ్చిందెప్పుడు..?
మా బతుకుల్లో రంగులు
విరబూసిందెక్కడ...?

మీ కోశాగారానికి,
ధాన్యపు గరిశెలకు
కాపు కాయడమే తప్ప
యజమానిగా మేము
వాటిని అనుభవించిందెప్పుడు..?

మీ అధికార పీఠాన్ని
మా భుజాలపై మోయడం తప్ప
మా ఉనికి కోసం
మేము ఐక్యమయ్యింది ఎన్నడు..?
మా బతుకుల్లో



రంగులు విరబూసిందెక్కడ..?

మీ పిల్లలకు బంగారు పళ్ళెంలో
తినిపించడం తప్ప
మా చంటి పిల్లలకు
మెతుకు కూడా అందనితీరుపై
మీరు ఆలోచించిందెన్నడు..?

మా చేత రూపుదిద్దుకున్న
ఆకాశహర్మ్యాల్లో నివసించడం తప్ప
చిరు జల్లుకే మా గుడిసెలు తడిసి ముద్దయితే
దాపుగా వచ్చి మీరు నిలబడిందెప్పుడు..?
మా బతుకుల్లో రంగులు విరబూసిందెక్కడ..?

మీరనుకునే ఓటు వేసే యంత్రాలే
అధికారాన్ని చెలాయించిన రోజున..
కోశాగారాలకు, ధాన్యపు గరిశెలకు
కాపాలదారే
యజమానిగా నిలిచిన రోజున..
బంగారు బాటలో
రాజు,పేద కలిసి నడిచిన రోజున..
మీ అధికార పీఠాన్ని మోసిన భుజాలే
ఉనికి కోసం భుజం, భుజం కలిపి
సాగిన రోజున...
అన్నార్తులు..ఆకలికేకలు లేని
కూడు, గూడు, గుడ్డ అందరికీ అంది
సమసమాజం అవిష్కృతమైన రోజున
అప్పుడు..
అప్పుడు కదా..
మా బతుకులు రంగులమయం అయ్యేది,
మా జీవితాల్లో వెలుగుపూలు పూసేది.

రచన : భానుతేజ, చిట్యాల
98484 32653.
( రంగుల పండగ హెూలీ సందర్భంగా)

### వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ఆరూరి రమేష్

మొదటిపేజీ తరువాయి..

అరుణ్ గోవిల్ కు కూడా మీరట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. తెలంగాణలో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ఆరూరి రమేష్, ఖమ్మ నుంచి ఎంపీ అభ్యర్థిగా తంద్ర వినోద్ రావును ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి అరకు(ఎస్టీ) కొత్తపల్లి గీతా, అనకాపల్లి ఎంపీ సీటు సీఎం రమేష్, రాజమండ్రి-



వ్రంరంధేశ్వరీ, నర్సీపట్నం- భూపతి రాజు శ్రీనివాస వర్మ, తిరుపతి (ఎస్సీ)- వరప్రసాద్ రావు, రాజంపేట- కిరణ్ కుమార్ రెడ్డిని అభ్యర్థులగా బీజేపీ అధి.ష్ఠానం ప్రకటించింది. బీజేపీ విడుదల చేసిన ఈ ఐదో జాబితాలో ఏపీలో ఆరుగురు, తెలంగాణలో ఇద్దరు, గోవా నుంచి ఒకరికి, బిహార్ నుంచి 17 మంది, గుజరాత్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి నలుగురు, హిమాచల్ ప్రదేశ్ నుంచి ఇద్దరు, యూపీ నుంచి 13 మంది, సిక్కిం నుంచి ఒకరికి, మహారాష్ట్ర నుంచి ముగ్గురు, ఒడిశా నుంచి 18 మంది, జార□ండ్ నుంచి ముగ్గురు, కర్ణాటక నుంచి నలుగురు, కేరళలో నలుగురు, రాజస్థాన్ నుంచి 7 మందికి టికెట్లు కేటాయించింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967